# శివానంద భారతి

దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక

**Sivananda Bharathi**

**Spiritual Monthly Magazine**

| Vol :16 Edition: 11 | సంపుటి: 16<br>సంచిక: 11 | శ్రీవిళంబి: | శ్రావణం<br>భాద్రపదం | సెప్టెంబరు – 2018<br>September - 2018 |
|---|---|---|---|---|


**బ్రహ్మలీనులు పరమపూజ్యులు, శ్రీ స్వామి శివానంద, శ్రీ స్వామి చిదానంద, శ్రీ స్వామి దేవానంద ఆశీస్సులతో**


వ్యవస్థాపకులు :
**బ్రహ్మలీన స్వామి సత్యవ్రతానంద**

సంపాదకులు :
**ఆచార్య కసిరెడ్డి**

సహ సంపాదకులు :
**తిప్పరాజు కొండల్‌రావు**

సంపాదక మండలి :
**బొప్పన అరుణాదేవి**
**జి. సుధీర్‌కుమార్**
**డా॥ భేరీ సునీత**
**మరీచిక**


**శివానంద భారతి చందా వివరాలు.**
సంవత్సరం చందా రూ.100/– శాశ్వత చందా రూ. 1100/–. సంవత్సర చందా కన్నా ఎక్కువ పంపరాదు. శాశ్వత చందా, పత్రిక నడచినంత కాలం అని గ్రహించగలరు.

## విషయసూచిక


| | |
|---|---|
| ఆత్మీయ భారతి – పని చేద్దాం! పరమార్థంలో.–ఆశ్రమ కార్యవర్గం | 4 |
| సంపాదక భారతి – భారతీయాత్మ ..... – ఆచార్య కసిరెడ్డి | 5 |
| హిందూ ధర్మ సమగ్ర స్వరూపం – స్వామి శివానంద | 8 |
| భావ పరిణతి – మానవ జీవితం – స్వామి సర్వవిదానంద | 13 |
| గురుదేవుల నిజమైన సందేశం – అను. తిప్పరాజు కొండల్‌రావు | 19 |
| శ్రీ రమణతత్త్వము – బొప్పన అరుణాదేవి | 16 |
| గురు స్తుతి – యోగరత్న డా॥ శశిరేఖారెడ్డి | 25 |
| స్వధర్మాన్ని సంరక్షించాలి – ఆచార్య కసిరెడ్డి | 26 |
| జీవుడా మేలుకో ! – బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి | 28 |
| భజన భారతి – రాకమచెర్ల వేకంటదాసు | 30 |
| ప్రార్థన భారతి – ఆచార్య కసిరెడ్డి | 31 |
| హిందూ మతాన్ని రక్షించండి – ఆకుల రామయ్య | 32 |
| నారాయణీయం – శ్రీమతి హేమలతా బాలసుబ్రహ్మణ్యం | 34 |
| శ్రావణ ధర్మాలు – ధర్మవీర | 38 |
| గురు దర్శనమ్ – శ్రీవత్స | 40 |
| **Sivananda - The Ideal Modern ..... -** Sri Chidananda | 41 |
| **Self Enquiry ..... -** Smt. Vanasri | 47 |
| నీ సంఘం ... నీ ధర్మం ... – డా॥ సినారె | 52 |
| ప్రకటన భారతి | 53 |
| వార్తా భారతి, | 54 |
| విశేష భారతి | 58 |


**ఆయా రచయితల అభిప్రాయాలు వారివే. ఆశ్రమ పత్రిక ఆలోచనా మాధ్యమం మాత్రమే.**

**ఆత్మీయ భారతి**

**సేవించు, ప్రేమించు, ధ్యానించు-సాక్షాత్కారం పొందు**

**ధర్మం అంటే!**

**శ్లో॥ ధృతిః, క్షమా, దమో, అస్తేయం - శౌచమింద్రియ నిగ్రహః ।**
**ధీర్విద్యా సత్యమక్రోధో - దశకం ధర్మలక్షణమ్ ॥** (మనుస్మృతి)

తా॥ ధైర్యం, సహనం, నిగ్రహం, దొంగతనం చేయకుండడం, శుభ్రత, ఇంద్రియాదులకట్టడి, బుద్ధి, విద్యా, సత్యం, అక్రోధం ఈ పది ధర్మ లక్షణాలు.

**ధర్మపథం - భారతం**

**కం॥ ఒరులేయవి యొనరించిన - నరవర ! అప్రియము తన మనంబునకగు, తా**
**నొరులకు నవి సేయకునికి - పరాయణము పరమ ధర్మపథములకెల్లన్**

తా॥ ఇతరులు ఏది చేసినచో మన మనస్సునకు కష్టము కలుగునో, ఆ పని మనము ఇతరులకు చేయకూడదు. ధర్మమార్గములలో కెల్ల ఇదే గొప్పది. **- భారతం**

# పని చేద్దాం ! పరమార్థంలో పయనిద్దాం !

శ్రీ శివానందాశ్రమం ద్వారా సేవా ధార్మిక కార్యక్రమాలు రోజు వారీగా నడుస్తూనే ఉన్నాయి. దివ్యజీవన సంఘ పూర్వాధ్యక్షులు బ్రహ్మలీన స్వామి చిదానంద సరస్వతీ మహారాజ్ గారు తమ ఉపన్యాసాల్లో మీ కర్మ మీరు చేస్తూనే ఆధ్యాత్మిక మార్గంలో పయనించండి అంటారు.

ఉద్యోగం, వ్యాపారం, వ్యవసాయం వృత్తులు, ఇంకా ఇతర పనులు ఎవరం ఏది చేస్తున్నా, ప్రార్థన చేయడం, పారాయణాల్లో పాల్గొనడం, యోగా చేయడం, సత్సంగాల్లో పాల్గొని ధర్మబోధలు వినడం, దేవాలయ పరిక్రమలూ ఆలయ సేవలు చేయడం, అవసరాన్ని బట్టి సేవలందించడం... ఇటువంటి ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొంటే, లేదా తానే స్వయంగా చేస్తే, ఆధ్యాత్మిక మార్గంలో పయనించినట్లే !

అంతేగాక భక్తి, కర్మ, జ్ఞానం, ధ్యానం, ఆత్మ, పరమాత్మ, జీవుడు, దేవుడు, ప్రకృతి... ఇలా ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఇవే మానవుణ్ణి దివ్య పథంలో పయనింపజేస్తాయి. దివ్య జీవన సంఘ స్వాములందరూ ఈ విషయాలే చెప్తారు. అందుకే తత్త్వం తెలుసుకొంటూ, తన బాధ్యతను తాను నిర్వర్తించడమే దివ్యజీవనం అంటారు మన స్వామీజీలు.

ధన్యవాదాలతో . . .

**శ్రీ శివానందాశ్రమం**
పద్మారావునగర్, సికింద్రాబాద్
01-09-2018

భవదీయ
**ఆశ్రమ కార్యవర్గం**
**శివానంద భారతి, సంపాదక మండలి**

సంపాదక భారతి

# భారతీయాత్మ అటల్ బిహారీ వాజ్‌పేయి

(జననం : 1926 డిసంబర్ 25 – అస్తమయం : 2018 ఆగష్టు 16)

**దేహం మనసూ హిందూ హిందూ**
**జీవితమంతా హిందూ హిందూ**
**కణం కణంలో హిందూ హిందూ**
**నా పరిచయమిది హిందూ హిందూ ॥దేహం॥**

(హిందూ తన్‌మన్, హిందూ జీవన్, రగ్ రగ్ హిందూ, మేరా పరిచయ్ ।)

నా పరిచయమిది అంటూ కీ॥ శే॥ అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పిన కవితలోని ఈ పరిచయం యథార్థం. పదవతరగతిలో వ్రాసిన కవిత ఇది. అప్పుడప్పుడే స్వయంసేవక్ అయిన తొలిదశ అది.

భారతదేశ సామాజిక – రాజకీయ పరిస్థితులనవలోకించి, జమ్మూ కాశ్మీర్ నాక్రమించాలనే ప్రయత్నంలో మాటి మాటికి జరుగుతున్న పాకిస్థాన్ దురాక్రమణ మనస్తత్వాన్ని ఎండగట్టిన కాలంలో వ్రాసిన 'జమ్మూ కీ పుకార్" అనే కవిత లోని ఓ భాగం ఇది.

ఏమిటిది దేశమ్ము మళ్లీ / చీలి ముక్కలు చెక్కలవునా !
రక్త సిక్తమ్మయి ధరిత్రీ । నెత్తుటేరులరుదిస్తుందా !
ఎంత వరకీ అసురమాయల । జ్వాలలిచ్చుట క్రమిస్తాయి !
ఏమి భస్మాసురుని అడుగులు । ఎన్ని నాళ్లిలా స్పృశిస్తాయి !
ఎంతవరకీ జమ్మూ ప్రాంతం । జ్వలించంగా సహిస్తామో !
ఎంతవరకీ హింసామద్యం । స్రవించంగా వహిస్తామో !
ఎంతవరకీ లాఠీ గోళీ । మౌనులంగా భుజిస్తామో !
ఎంతవరకీ శత్రు మూకలు ।రక్తహోళీలాడుతాయో !
సహనమునకొక హద్దు ఉంటది । అబ్ధికడుపున అగ్గి ఉంటది !
మలయపవనం తుఫానవుతది । భోళాశంకరుఫాలనేత్రం
తప్పకుండా విచ్చుకొంటది । . . . . . . . . . . . . . . . .

ఎప్పటికీ తరగని మూలధనం "మంచితనం"

దేశ రక్షణ నిమిత్తం ఇలా ఆయన ఇచ్చిన సందేశం అపూర్వమైంది. ఇప్పుడాయనలేరు. 2018 ఆగష్టు 16న, 93 సంవత్సరాల భారతపూర్వ ప్రధాన మంత్రి, కవి, పాత్రికేయుడు, రాజనీతి దురంధరుడు, పండితుడు, విమర్శకుడు, సమరసతావాది, సమన్వయవాది, ప్రఖర దేశభక్తుడు, యోగి అరవిందులు చెప్పిన అఖండ భారతాన్ని దర్శించిన మహాద్రష్ట, దార్శనికుడు, అన్నిటినీ మించి భారత జాతీయాత్మ ఆజన్మ బ్రహ్మచారి అయిన శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయీ ఇక లేరు. కాని ఆయన అక్షరాలున్నాయి, ఆ అక్షరాల అంతరంగాలున్నాయి. వాటిని అధ్యయనంచేసే భారతీయ జనతా ఉన్నది.

ఈ సందర్భంగా భారతదేశ వికాసానికి, జాతీయాభ్యుదయానికి ఆ 'రాజనీతిజ్ఞుడు చెప్పిన కొన్ని మాటల్ని విశ్లేషించుకొందాం.

1) హిందుత్వం మతం కాదు ; అది జాతీయవాదం.

2) జాతీయ భద్రత దేశ ప్రప్రథమ ఆవశ్యకత.

3) కాశ్మీరు – 370వ ఆర్టికల్ తొలగించాలి.

4) ఉమ్మడి పౌరచట్టం కావాలి.

5) అయోధ్యలో రామజన్మభూమి నిర్మాణం జరగాల్సిందే.

6) భారత ప్రభుత్వం అణ్వస్త్ర శక్తిని సాధించాలి.

7) విజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగాలు వికసించాలి.

8) జై జవాన్ – జై కిసాన్ రెండు నినాదాలకు ఇవాళ జై విజ్ఞాన్ కూడా కలుపాలి.

9) జాతి సంస్కృతి–సంప్రదాయాలు హిందుత్వ విలువలనుండే ఆవిర్భవించాయి.

10) ఈ దేశం (హిందుత్వం) సెక్యులరిజాన్ని అనాదిగా అనుసరిస్తుంది. సెక్యులరిజం అంటే సర్వధర్మ సమభావం, సమానన్యాయం, అన్ని మతాలకు సమాన ఆదరణ.

11) కులతత్వం–కులరాజకీయాలు పనికిరావు.

12) అంటరాని తనం హిందూ ధర్మంలో లేదు. అది వికృతి, దురాచారం ; అది నిర్మూలించాలి ; అది పాప కార్యం ; అది మన సంస్కృతికే ముప్పు.

13) భారతదేశం సెక్యులర్‌గా ఉండడానికి, హిందువులు అధిక సంఖ్యాకులుగా ఉండడమే ప్రధాన కారణం.

14) అవును. భారతదేశం అణ్వస్త్రరహితంగా మారాలి నిజమే, కాని అన్ని దేశాలనుసరించినప్పుడు అది సాధ్యం.

**సంఘాన్ని మార్చాలనుకుంటే ముందుగా నువ్వు మారాలి**

15) సుసంపన్న గ్రామీణ భారతమే మా ఆకాంక్ష. గ్రామసీమలను సౌభాగ్య సీమలుగా తీర్చిదిద్దడమే మా ధ్యేయం.

16) గాంధేయ సోషలిజమే మా మార్గం. గాంధేయ సోషలిజమంటే గాంధీజీ ఆశించిన రామ రాజ్యం - గ్రామ స్వరాజ్యం ; దీన దయాళ్జీ ఏకాత్మ మానవతా వాదం ; ఆర్య చాణక్యుని ధర్మకర్తృత్వ సిద్ధాంతం. ఇవన్నీ కలిపితే గాంధేయ సోషలిజం.

ఇవీ స్థూలముగా శ్రీ వాజ్ పేయి ఆలోచనలు ; ఈ దేశం గురించి, ధర్మం గురించి, జాతి గురించి, సంస్కృతి గురించి, వీటి పరిరక్షణ గురించి నిరంతరం తపించిన ఆయన ఒక ఉపన్యాసంలోని కొన్ని ఆలోచనలు పరామర్శిద్దాం.

- గతం లోపలి మంచిని స్వీకరిద్దాం. ప్రగతి కాముక భావాలతో ముందుకు సాగుదాం.
- హక్కులనూ బాధ్యతలనూ నిర్వహిస్తూ జాగరూకతతో నడవాలి.
- వ్యక్తిగత సామర్థ్యం, దేశభౌతిక సంపదలను పెంచాలి.
- శాంతి సామరస్య భారతాన్ని నిర్మించుకోవాలి.
- అక్షరాస్యత, కార్యశీలతతోపాటు, ఆకలీ-అజ్ఞానం లేని ధాత్రిగా ఇది వెలిగిపోవాలి.
- శాస్త్ర విజ్ఞానం విస్తరించాలి ; తద్వారా ప్రజాసంక్షేమ కార్యక్రమాలు జరగాలి.
- ప్రపంచంలో భారతం గుర్తించబడాలి ; అందుకే నవ్యవిజ్ఞానాన్ని ఆశ్రయించాలి.
- సాంకేతిక విజ్ఞానం ద్వారా ఉన్నత స్థాయిలో దేశం నిలవాలి.
- ప్రజల సుఖ సౌభాగ్యాలకు రక్షణ అత్యవసరం.
- నీతి కలిగిన, నిర్ణయాత్మక, సుస్థిరమ్మగు పాలనే శుభం శుభం.
- ప్రభుత్వం సుదృఢంగా ఉండాలి ; పారదర్శకంగా ఉండాలి ; నిత్యచైతన్యంతో పనులు చేయాలి ; ప్రజలపై శ్రద్ధ ఉంచాలి. ప్రజారక్షక ప్రభుత్వంగా వ్యవహరించాలి.

ఇన్ని ఆలోచనలున్న క్రియాశీల కార్యకర్తగా వారు నిర్మాణం కావడానికి వారి వెనుక ప్రాచీన - అర్వాచీన భారతీయ విజ్ఞాన శాస్త్ర సంపద ఉన్నది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శిక్షణ ఉన్నది. జమ్మూ కాశ్మీరు నిమిత్తం ప్రాణాలర్పించిన శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ నేతృత్వమున్నది. ఏకాత్మ మానవతావాద ప్రవక్త పండిత దీనదయాళ్జీ మార్గ దర్శనమున్నది. అందుకే శ్రీ అటల్జీ మనకళ్లముందు భారత జాతీయాత్మగా కనిపిస్తారు.

**- ఆచార్య కసిరెడ్డి**

**కసురుతూ మాట్లాడకు - విసుగుతో పనిచేయకు**

# హిందూ ధర్మ సమగ్ర స్వరూపం

## (ALL ABOUT HINDUISM)

### నాలుగో అధ్యాయం

*(గత సంచిక తరువాయి)*

### హిందూ నీతి శాస్త్రం

**- శ్రీ స్వామి శివానంద**

## మంచి, చెడుల సాపేక్ష స్వభావం

మంచి, చెడు - ధర్మం, అధర్మం - ఇవి సాపేక్షపదాలు. ఈ పదాలను ఖచ్చితంగా నిర్వచించడం కష్టం. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఏది మంచో, ఏది చెడో చెప్పడానికి మహాత్ములు కూడా తికమక పడ్డారు. అందుకే శ్రీ కృష్ణభగవానుడు భగవద్గీతలో "ఏది కర్మ ఏది అకర్మ? ఈ విషయ నిర్ణయంలో జ్ఞానులు సైతం దిగ్భ్రాంతికి లోనయ్యారు. కనుక నీకు కర్మబంధాల నుంచి స్వేచ్ఛ పొందే కర్తృత్వతత్వాన్ని బోధిస్తాను. వివేచన ద్వారా 'కర్మ', 'అకర్మ' లనే స్వరూపాలను తెలుసుకోవడం చాలా అవసరం. కర్మ తత్వం అతి నిగూఢమైనది. 'కర్మ' లో 'అకర్మ'ను, 'అకర్మ' లో 'కర్మ' ను దర్శించేవాడు అన్ని కర్మలను ఆచరిస్తూ కూడా మానవుల్లో జ్ఞాని, బుద్ధిమంతుడవుతాడు" అని బోధిస్తాడు.

## మంచి, చెడుల నిదర్శనాలు

పరిసర పరిస్థితులను బట్టి మంచి, చెడులు సాపేక్షికాలు, ఒక పరిస్థితిలో మంచి, మరో పరిస్థితిలో మంచి కాదు. కాలం, ప్రత్యేకపరిస్థితులు, వర్ణాలు, ఆశ్రమాలను బట్టి మంచి, చెడులు మారుతూ వుంటాయి. నైతికం కూడా తరచు మారే సాపేక్షపదం. ధర్మసాక్షిగా వివాహమాడిన భార్యను తన కామాన్ని తీర్చుకోవడానికి తరచు వేధించే భర్త, తన కోరికను తీర్చుకోవడానికి ఆరు నెలల కొకసారి వేశ్యను చేరే వ్యక్తి కన్నా అవినీతిపరుడు. నిరంతరం అనైతికఆలోచనలు వున్న వ్యక్తి అతిఅవినీతిపరుడు. అతి సూక్ష్మమైన ఈ భేదాన్ని గుర్తించారా? తన శత్రువును చంపడం క్షత్రియుని ధర్మం. ఒక బ్రాహ్మణుడు, సన్యాసి, ఆపద సమయంలో

**ఆశయం స్పష్టంగా ఉంటే విజయం తప్పక వరిస్తుంది**

తనను తాను రక్షించుకోవడానికి కూడా ఎవరినీ చంపకూడదు. ఓర్పు, క్షమలను శ్రద్ధగా పాటించాలి. దుర్మార్గుడైన ప్రభుత్వోద్యోగి వల్ల అన్యాయంగా బాధలకు గురైన మహాత్ముల, గురువుల ప్రాణాలు కాపాడడానికి అసత్యమాడడం మంచిపనే. ఇలాంటి ప్రత్యేకపరిస్థితిలో అసత్యం కూడా సత్యమౌతుంది. చాలా మందికి ప్రమాదం కలిగించే సత్యం కూడా అసత్యంతో సమానం. దారినపోయే బాట సారులను చంపే బందిపోటు దొంగను చంపడం అహింసే. కొన్ని పరిస్థితుల్లో హింసను, అహింసగా పరిగణిస్తాం.

నివృత్తిమార్గంలో జీవనం గడిపే సన్యాసికి క్షమ ఎంతో తగినగుణం. అయితే, ఒక పాలకుడికి క్షమాగుణం అన్ని వేళలా తగదు. తనకు వ్యక్తిగతంగా బాధ కలిగించిన వాడిని క్షమించగలడు కాని, ప్రజలకు బాధ కలిగించే వాడిని క్షమించలేడు.

కొన్ని సందిగ్ధకరమైన, ప్రమాదకరమైన పరిస్థితులలో పాటించాల్సిన ప్రత్యేక ధర్మాలుంటాయి. వీటినే ఆపద్ధర్మాలు అంటారు. విశ్వామిత్రమహర్షి కరువు కాలంలో ఒక ఛండాలుని వద్ద నిషిద్ధమైన మాంసాన్ని స్వీకరించి, ఆ మాంసాన్ని దేవతలకు కూడా అర్పించాడు. ఉషష్టి అనే గొప్ప ఋషి ఆకలితో అల్లాడుతూ ఎక్కడా ఆహారం లభించక ఒక మావటీవాడి వద్ద పాచిపోయిన గుగ్గిళ్ళు తీసుకున్నాడు.

## మంచి, చెడుల సూచికలు

వైశేషికదర్శన సిద్ధాంత కర్త కణాదమహర్షి తన తొలి సూత్రంలో ఇలా అంటాడు. “ఏది నీలో ఔన్నత్యం కలుగజేసి భగవంతుడికి సమీపంగా తీసుకెళ్తుందో అదే మంచి ఏది నిన్ను దిగజార్చి భగవంతుడినుంచి దూరంచేస్తుందో అదే చెడు. వేదాలలోని సిద్ధాంతాల కనుగుణంగా ఆచరించేది మంచి, వేదాలలోని సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆచరించేది చెడు” మంచిచెడుల నిర్వచనంలో ఇదో పద్ధతి. భగవత్సంకల్పానికి అనుగుణంగా పనిచేయడం మంచి. భగవత్సంకల్పానికి వ్యతిరేకంగా పనిచేయడం చెడు.

సగటు మనిషికి కొన్ని కార్యాల్లో ఏది భగవత్సంకల్పమో తెలుసుకోవడం చాలా కష్టం. అందుకే శాస్త్రాలను. పండితులను, ఆత్మోన్నతి పొందిన మహాత్ములను ఆశ్రయించాలని వారి సలహాలు పాటించాలని జ్ఞానులు, మహర్షులు చెప్పారు. కొన్ని సంవత్సరాల పాటు నిష్కామకర్మ చేసి, నిరంతరం ఈశ్వరాధనచేసే వ్యక్తి కొన్ని కార్యాల్లో భగవత్సంకల్పమేదో తొందరగా అర్థం చేసుకోగలడు. అతడు తన అంతరంగంలోని నిశ్శబ్దఅంతర్వాణిని గ్రహించగలడు. సాధారణవ్యక్తులు భగవంతుడివాణిఐన నిశ్శబ్ద అంతర్వాణిని వినడానికి

మనస్సు నిర్మలంగా (నిర్ మలినంగా) వుండటమే శాంతి

ప్రయత్నించవద్దు. కలుషితమైన మనస్సు మాటను భగవద్వాణిగా పొరపాటు పడతాడు. అతడి మనస్సుకు వుండే సహజమైన స్వభావం వల్ల మోసపోతాడు.

గ్రహణశక్తిని స్వార్థం కప్పివేస్తుంది. అందుకే మనిషికి రేఖా మాత్రం స్వార్థం ఉన్నా మంచి, చెడుల మధ్య వ్యత్యాసం అర్థం తెలుసుకోలేడు. దీనికి సూక్ష్మమైన, స్వచ్ఛమైన, నిశితమైన బుద్ధి అవసరం. భగవద్గీత సాత్విక కారణాలను, రాజసిక కారణాలను, తామసిక కారణాలను ఇలా వర్ణిస్తుంది. "ఓ పార్థా! ప్రవృత్తి, నివృత్తి మార్గాలను, కర్తవ్యాకర్తవ్యాలను, భయాభయాలను బంధ మోక్షాలను తెలుసుకునే బుద్ధిని సత్వగుణం అని అంటారు. ధర్మాధర్మాల కార్యాకార్యాల మంచి, చెడుల యథార్థ తత్వాలను అర్థం చేసుకోజాలని గుణాన్ని రజోగుణం అని అంటారు. తమోగుణం కప్పేసిన అధర్మాన్ని ధర్మంగాను, ఇతర వస్తు విషయాలను వాటికి వ్యతిరేకంగా భావించే బుద్ధిని తమోగుణం అని అంటారు". (18వ అధ్యాయం - 30, 31, 32).

ధర్మపథంలో పయనించే విద్యార్థుల సహాయార్థం జ్ఞానులు మంచి, చెడులను పలు విధాలుగా నిర్వచించారు. బైబిల్ ఈ విధంగా బోధిస్తుంది. "ఇతరులు నీకు ఏమి చేయాలని ఆశిస్తావో వారికి నీవు అదే విధంగా చేయి". ధార్మిక బోధనలో సదాచార సారమంతా నిండి వుంది. దీన్ని శ్రద్ధగా పాటించేవారు ఎలాంటి తప్పులు చేయరు. నీకు ఏది మంచి కాదో దాన్ని ఇతరులకు చేయకు. ఇతరులకు మంచి కలిగించక, హాని కలిగించి, తర్వాత నీవు పశ్చాత్తాపపడే ఏ పనిని నీవు చేయకు. ఇతరులకు శుభం చేకూర్చే శ్లాఘనీయమైన కార్యాన్ని ఆచరించు. ఇతరులు నీకు ఏది చేయాలని కోరుకుంటావో, అదే విధంగా నీవు ఇతరులకు చేయి. ఇదే ధర్మరహస్యం. ఇదే కర్మయోగంలో వుండే రహస్యసారాంశం. ఇదే సదాచారానికి సంక్షిప్తవర్ణన. ఇది నీకు శాశ్వతఆనందం పొందడానికి మార్గం చూపుతుంది.

**"అహింసా పరమో ధర్మః" –** మనసా, వాచా, కర్మణా ఇతరులకు బాధ కలిగించక పోవడమే అన్ని ధర్మాలలోకి ఉత్తమధర్మం. త్రికరణశుద్ధిగా అహింసకు కట్టుబడి వున్న వ్యక్తి ఇతరులకు అధర్మం చేయలేడు. అందుకే పతంజలి మహర్షి తన రాజయోగ తత్వంలో అహింసకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చారు. యమాదులలో ప్రథమస్థానం అహింసకే. ఇతరులకు ఆనందం చేకూర్చడమే మంచి, ఇతరులకు బాధ, దుఃఖం కలిగించడమే చెడు. దైనందిన ప్రవర్తనలో ఇతరులపట్ల ఈ విషయాన్ని పాటించి ఆధ్యాత్మిక పథంలో ప్రగతి సాధించవచ్చును. నీకు సిగ్గు, భయం, పశ్చాత్తాపం కలిగించే ఎలాంటి కర్మలు చేయకు. నీవు ఈ నియమాన్ని శ్రద్ధగా పాటిస్తే. నిర్భయంగా జీవించగలవు. నీ వివేకానికి, అంతరాత్మకు మంచిదని తోచిన నియమాన్ని శ్రద్ధా నమ్మకాలతో పాటించి శాశ్వతమైన ఆనందసౌధాన్ని చేరుకోగలవు.

**సంతోషంతో ప్రతిపని చేసేవారికి కష్టసాధ్యం ఏమీలేదు**

ఏ పని నీ మనస్సుకు ఆనందం, సంతోషం, శాంతిని కలుగజేస్తుందో అది మంచిపని. ఏ పని వల్ల నీకు నిరుత్సాహం. బాధ, మనోవ్యాకులత కలుగుతాయో అది చెడ్డపని. మంచి, చెడులను తెలుసుకోవడానికి ఇదొక సులభమైన మార్గం.

ఆధ్యాత్మికప్రగతిలో ఏది నీకు సహకరిస్తుందో అది మంచి. ఏది నీకు ఆధ్యాత్మిక ప్రగతిలో అవరోధాలు కల్పిస్తుందో అది చెడు. ఏది నిన్ను ఆత్మతో ఏకం చేస్తుందో అది మంచి, ఏది నిన్ను ఆత్మనుంచి దూరంచేస్తుందో అది చెడు. వైదికనియమాలను పాటించేది మంచి, వ్యతిరేకించేది చెడు. భగవత్సంకల్పానికి అనుగుణంగా పనిచేయడం మంచి, దానికి వ్యతిరేకంగా పనిచేయడం చెడు, సంతోషాన్ని అందివ్వడం మంచి ఇతరలకు బాధ, దుఃఖం కలుగజేయడం చెడు. ఏ ప్రాణికైనా బాధ కలిగించరాదనే భావనే నైతికం. అన్ని ప్రాణులకు బాధల నుండి స్వేచ్ఛ కలిగించడమే నైతికనియమాల నిర్ణయం, సారాంశం.

దాతృత్వం ఎందుకు మంచిది? "దానం చేయి" అనేది న్యాయానికి అనుగుణమైంది కనుక. దొంగతనం ఎందుకు చెడు? అది "నీవు దొంగతనం చేయవద్దు" అనే న్యాయానికి వ్యతిరేకం కనుక. కష్టాల్లో బాధల్లో ఉన్న వ్యక్తికి సహాయం చేయడం ఎందుకు మంచిది? అది నీ శీలాన్ని సంస్కరించి వికసింప చేస్తుంది. నీ హృదయంలో కరుణ కలుగజేస్తుంది. సద్గుణాలను అలవర్చుకోవడంలో, పరమాత్మఅనుభూతి పొందడంలో సహకరిస్తుంది. ఒక ప్రాణిని చంపడం ఎందుకు చెడు? అదొక అయోగ్యమైన పరిణామం. నీ శీలాన్ని కలుషితం చేసి నిన్నొక దుర్మార్గుడు, క్రూరుడి స్థాయికి దిగజారుస్తుంది.

## యోగమనే పూదోట

అధర్మ కార్యాలు చేయడంవల్ల నీ శీలం కలుషితమై పోతుంది. ధర్మకార్యాల వల్ల నీ శీలం వికాసం చెందుతుంది. శీలం లేని వ్యక్తి హీనస్థాయికి దిగజారిపోతాడు. సౌశీల్యం వున్నవాణ్ణి అందరూ గౌరవిస్తారు, ఆదరిస్తారు, సర్వత్రా పూజిస్తారు. అందుకే యవ్వన దశలోనే సౌశీల్యాన్ని పెంచుకో. నీ హృదయమనే పూదోటలో సద్గుణాలను ఎలా పెంచి పోషించాలో దుర్గుణాలను ఎలా పెరికివేయాలో నేర్చుకో. సద్గుణాలు అమూల్యమైన ఫలపుష్పాలు. దుర్గుణాలు, చెడుఅలవాట్లు కలుపు మొక్కలు. ప్రతిపక్ష భావన అనే యోగపద్ధతిని నేర్చుకో. బ్రహ్మచర్యం, క్షమాగుణం, దాతృత్వం, నమ్రత, నిస్వార్థం అనే మంచిగుణాలు కామం, క్రోధం, లోభం, గర్వం, స్వార్థ గుణాలకు వ్యతిరేకం. నీ హృదయమనే పూదోటలో సుగంధభరితకుసుమాలను పెంచి, ఆ హృదయ నందనవనం మధ్య భగవంతుణ్ణి ప్రతిష్ఠించి 'అతడి' పై ధ్యానం చేయి. నీవు శాశ్వతానందాన్ని, అమరత్వాన్ని అనుభవిస్తావు.

**నూరు మాటలు చెప్పటం కంటే ఒకటి చేసి చూపటం మేలు**

## ఉపసంహారం

ప్రవర్తనానియమావళిని నీవు అణకువతో, శ్రద్ధగా పాటించు. నీ మంచికే, నీ ఆధ్యాత్మిక వికాసానికే మన పూర్వీకులు ఆ నియమాలను నిర్దేశించారు. ఆ న్యాయ నిర్ణేతలు భగవదనుభూతి పొందిన గొప్పద్రష్టలు.

సదాచారానికి కట్టుబడిఉండడం కష్టమే, అనుమానం లేదు. అవహేళన, అపార్థాలు, బాధలను ఓర్చు కోవాలి. అందుకే సహనం, నమ్రత, ఓర్పు, క్షమాగుణం- వీటిని అలవర్చుకోవడం చాలా ముఖ్యం. ఏ విధంగా నైనా సరే ధర్మాన్ని సమర్థించు, రక్షించు. ధర్మంకొరకు ఎలాంటి అపవాదునైనా, దూషణనైనా సహించు. చెడుకు బదులు మంచిని పంచు.

నీ జీవితంలో ఎన్ని ప్రమాదాలు ఎదురైనా నీతిమార్గాన్ని వదలకు. సాధారణ లౌకికలాభాల కొరకు ధర్మాన్ని త్యజించకు. సంశయం కలిగినప్పుడు, శాస్త్రాధ్యయనం చేసి, మహాత్ములను ఆశ్రయించి వారి సలహాలతో సంశయనివృత్తి చేసుకో. నీ శీలాన్ని పెంపుచేసుకో. ఎదుగు, వికసించు. నీ ఆశయాలను, ఆదర్శాలను నీ దృష్టిలో వుంచుకో, సదాచారానికి కట్టుబడివుండు, పాటించు. ఆచిరకాలంలోనే శాశ్వతానందాన్ని, అమరత్వాన్ని పొందుతావు.

*(సశేషం)*

**ధర్మం మనలను రక్షించుననుట ఎంత సత్యమో,**
**అధర్మము మనలను శిక్షించుననుట కూడ అంతే సత్యము.**

✶ ✶ ✶

**మనం జీవించుటకు ధనం కావాలి. కానీ ధనాన్ని సంపాదించుటకే జీవించకూడదు.**

✶ ✶ ✶

**ఈ ప్రపంచంలో ఉన్న మతాలు ఎన్నో, కాని మనుషులందరికి మానవత్వం మాత్రం ఒక్కటే.**

**కోట్లకు అధిపతులైనను-ఒక్క నిముషం ఆయుష్షును కొనలేరు**

# భావ పరిణతి

## వ్యష్టి దృష్టి

మూలం : స్వామి దయానంద సరస్వతి సేకరణ : స్వామి సర్వవిదానంద

*(గత సంచిక తరువాయి)*

## ప్రతిక్రియ ఒక ఘటనే

వాస్తవాలనంగీకరించకపోతే జరిగేవి ప్రతిక్రియలే. ప్రతిక్రియ ఒక ఘటన. అది వ్యక్తి జీవితంలో యాంత్రికంగా జరిగేది. ప్రతిక్రియ నీవు నిర్దేశిస్తే జరిగేది కాదు. అది నీవు బుద్ధి పూర్వకంగా వేసిన ఆమోద ముద్ర కలిగినది కాదు. అది నీ విషయంలో జరుగుతుందంతే. అది తిరిగే విద్యుత్ యంత్రం లాంటిది. నిర్దిష్టమైన వేగంతో తిరిగే విధంగా అమరుస్తారు. ఆ వేగంతో తిరుగుతూ ఉంటుంది. అది ఆలోచించదు. అది ఆలోచించగలిగితే, దానికి స్వేచ్ఛ ఉంటే, బహుశః అది అన్ని వేళలా అదే వేగంతో తిరుగుతూ ఉండకపోవచ్చు. అప్పుడప్పుడు అతివేగంతో తిరుగవచ్చు. అప్పుడప్పుడు మందకొడిగా తిరుగవచ్చు. కానీ నిర్దిష్టమైన వేగంతో తిరుగుతున్నానని దానికి తెలియదు. తిరగటం జరుగుతూ ఉంటుందంటే. ఆ యంత్రం క్రియను చేస్తుందనం ప్రతిక్రియను చేస్తుందంటాం. నిర్దిష్టమైన వేగంతో తిరగటం దాని స్వేచ్ఛా సంకల్పంతో కాదు – అది ఆ విధంగా అమర్చబడ్డది. అందుకే దానిని ప్రతిక్రియ అనంటాము. అదే విధంగా నీ ప్రమేయం – నీ ఆమోదము లేకుండా నీ ద్వారా ఏదైనా జరిగితే అది యాంత్రికమవుతుంది – అది ప్రతిక్రియ.

ఆకాశం మేఘావృతమైనపుడు అనుకూల పరిస్థితులున్నప్పుడు వర్షం కురుస్తుంది. అది మేఘములనుకోవటం వలన జరిగేది కాదు. ఒక ప్రాంతంలో చాలాకాలం వర్షాలేవనుకుందాం. అప్పుడు మేఘములన్నీ కూడబలుక్కుని అనుగ్రహిద్దామనుకనుకొని వచ్చి వర్షించటం కాదు. మేఘముల కలా నిర్ణయించుకునే స్వాతంత్ర్యం లేదు. కొన్ని అనుకూల పరిస్థితుల కారణంగా వర్షించటం జరుగుతుంది. అదే విధంగా ప్రతిక్రియ కూడ జరుగుతుంది. కోపం, భంగపాటు, ఈర్ష్య, దిగులు, నిరాశ, నిస్పృహ – ఇవన్నీ ప్రతి క్రియలు – అవి వస్తాయి, జరుగుతాయి అంతే.

ఆదాయానికి మించిన ఖర్చు అప్పు చేయిస్తుంది

కొన్ని పనులు సాధించాలంటే కోపం తెచ్చుకోవాలని కొంతమంది వ్యక్తులు భావిస్తుంటారు. కానీ అది దురదృష్టకరం. తాననుకున్న విధంగా జరుగకపోతే ఒకతనికి కోపమొస్తుంది. కానీ అది సమర్థవంతమైన కార్యనిర్వహణ కాదు. ఎవ్వరూ కోపాన్ని గౌరవించరు. ఆయా వ్యక్తులాశించినట్లుగా ఇతరులు నడుచుకుంటున్నారంటే దానికి కారణం వారి కోపం కాదు. వారి వారి హెూదానుబట్టి, పదవులను బట్టి ఇతరులు వారిననుసరిస్తుంటారు. అటువంటి వ్యక్తులకు కొన్ని బలహీనతలుంటాయి. వారి చుట్టూ ఉండే వారి కది తెలుసు. కార్యాలయాల్లో క్రింద పనిచేసే వారికి తమపై వారి బలహీనతలు తెలుసు. అందుచేత కొన్ని విషయాలను, చర్చలను వారు తప్పిస్తుంటారు. ప్రతి భార్యకు తన భర్త ఎప్పుడెప్పుడు ఉ ద్రేకపడుతుంటాడో తెలుసు. పిల్లలను లాలిస్తూంటుంది "మీ నాన్న కిది చెప్పకు. ఆయనక్కోపమొస్తుంద"ని చెప్తుంది. కొన్ని సంవత్సరాలలో ఈ విషయాలను ఆమె గ్రహిస్తుంది. పిల్లలు కూడా తమ తమ తల్లిదండ్రుల బలహీనతలును, ఉద్రేకాలను గ్రహించగలుగుతారు. తండ్రి నిజంగా కోపంగా ఉంటే మూడు గంటల కాలం గడిచేవరకు వారతడి దరిదాపులకు రారు. ఎందుకంటే తండ్రికి కోపంపోయి చల్లబడటానికి మూడు గంటలు పడుతుందని వారికి తెలుసు. కోపానికి విలువనివ్వటం పసితనమే. పసివాడిగా ఉన్నప్పుడు అడిగింది ఇవ్వకపోతే నీకు కోపమొచ్చేది. అరిచి, గీపెట్టి, జుట్టుపీక్కొకని నానా రభస చేసేవాడివి. చివరికి అడిగిందిచ్చేదమ్మ. కోపంవలన పనులు జరగటం చూశావు. అప్పటి నుండి నీవనుకున్నవి సాధించాలంటే నీ క్కోపం వస్తుంది. కానీ కోపం ఒక ఘటన – అది వస్తుంది. నీవు తెలిసి తెలిసి బుద్ధి పూర్వకంగా కోపం తెచ్చుకోలేవు. అదొక ప్రతిక్రియ గనుక.

నీవు చేతనా వంతుడివి. స్వతంత్రేచ్ఛ కల వాడివి. ఒక నిర్ణీత విధానంలో ప్రతి స్పందించే బొమ్మ కారులాంటి వాడివి కావు. ఒక బొమ్మ కారును అడ్డంకి వచ్చినప్పుడల్లా కుడివైపుకు తిరిగేట్లు అమర్చవచ్చు. ఆ బొమ్మకారుకు కీ ఇచ్చి వదులుతావు. అది ముందుకుపోతూ అడ్డుతగిలినప్పుడు కుడివైపుకు తిరిగి ముందుకు పోతుంది. ఆ మార్గంలో కూడ ఏదైనా అడ్డం వస్తే మళ్ళీ కుడివైపుకు తిరిగి పోతూనే ఉంటుంది. అది కుడివైపుకు మాత్రమే తిరగగలదు. ఎడమకు తిరగలేదు, వెనుకకు మరల లేదు. ఎందుచేత? ఎందుకంటే అది యాంత్రికంగా నడుస్తుంది. ఆ విధంగా ముందుగానే అమర్చబడ్డది. అది యాంత్రికమైనది. కానీ నీవు బొమ్మకారులాంటి వాడివి కావు. కుడి ఎడమలన మళ్లించగలిగిన చక్రము. గేర్లు మొదలగు ఉన్న మోటారుకారు లాంటి వాడివి. ఆ కారుతో నీవు కుడివైపుకు తిరుగగలవు. ఎడమవైపుకు తిరుగగలవు. ముందుకు పోగలవు. వెనుకకు రాగలవు. మోటారు

**నిర్భయతకు ఆధారం - సత్యత**

కారుతో అనేకపనులు నీవు చేయగలవు. అలాగే ఒక మానవునిగా నీకు రకరకాలుగా వ్యవహరించే స్వాతంత్ర్యమున్నది. ఉదాహరణకు చప్పట్లు కొట్టమన్నాననుకోండి. నీవు చప్పట్లు కొట్టవచ్చు. కొట్టకపోవచ్చు. కొంతసేపాగి కొట్టవచ్చు. చేయటానికి చేయకుండా ఉండటానికిలేక నీకు తోచిన రీతిలో చేయటానికి నీకు స్వాతంత్ర్యమున్నది. కానీ ఈ స్వాతంత్ర్యం, స్వేచ్ఛా సంకల్పం నీకు కోపం వచ్చినప్పుడు గానీ, దిగాలుపడినప్పుడు గానీ, నిరాశా నిస్పృహలు చోటుచేసుకున్నప్పుడు గానీ అక్కరకురాదు. ఎందుకంటే అవి చెప్పిరావు. అలా కలుగుతాయంతే. అవి యాంత్రికమైనవని. కోపంలో ఏమేమో అంటావు – ఏవేవో చేస్తావు. కానీ ఆ తరువాత వాటి గురించి బాధపడతావు. ఎవరైనా కోపానికి విలువనిస్తే వారి పట్ల నేను జాలిపడతాను. భగవానుడు చెప్తాడు.

**"కామ ఏషః క్రోధ ఏషః రజోగుణ సముద్భవః ।**
**మహాశనో మహా పాప్మా విద్ధ్యేన మిహ వైరిణమ్ ॥"**

"రజో గుణమునుండుత్పన్నమయే ఈ కామము, ఈ క్రోధము కబళించి వేసేది. మహాపాపి, అది శత్రువని తెలుసుకో".

(భ. గీ 3737)

భగవానుడు కోపాన్ని మహాపాపమంటాడు. క్రోధంతో గురువును కూడా తూలనాడతారు. అంటే కోపంలో ఏ పనైనా చేస్తారనర్థం. ఎవరినీ లెక్క చేయరు. ఎదుటి వారిని కాల్చి చంపవచ్చు. తననే కాల్చుకోవచ్చు. కనుక క్రోధాన్ని నీ శత్రువని తెలుసుకో. అది బాహ్యంగా లేదు. నీ లోపలనే ఉన్నది. నీ మనస్సే నీకు శత్రువుగా మారుతుంది. క్రోధమొక ప్రతిక్రియ–కలుగుతుంది. అదే విధంగా దిగులు కూడ. కావాలనెవరూ దిగులు పడుతూ కూర్చోరు. అదే విధంగా ఈర్ష్యాసూయలు, ద్వేషము మొదలగు భావోద్రేకములు కూడా ఇతరులలోనూ, నీలోనూ వాటిని నీవంగీకరించవు. అవన్నీ ప్రతిక్రియలు. *(సశేషం)*

**మూసి వున్న గుప్పిటి, మూసివున్న మనసు ఇతరులకు మంచి చేయలేవు. ఇతరుల నుండి మంచిని స్వీకరించలేవు**

***

**'నేను-నాది' అనే స్థితి నుండి 'మనము-మనది' అనే మహోన్నత స్థాయికి ఎదగాలి నేటి మానవాళి.**

**అపకారికి ఉపకారం చేయుటమే ఉత్తమ లక్షణం**

**సందేశ భారతి**

# శ్రీ రమణతత్త్వము

**- శ్రీమతి బొప్పన అరుణాదేవి**

*(గత సంచిక తరువాయి)*

మానవుడు జనన మరణాలను తరించటానికి, అధిగమించటానికి పరమాత్మ సాయం ఆర్థిస్తాడు. దైవమంటే భక్తిశ్రద్ధలు ఈ విధంగానే పుట్టినాయి. దైవాన్ని సమీపించేదెట్లా? ఆరాధించేదెలాగ ? మానవుడు నిస్సహాయుడు, స్రష్ట సర్వశక్తిమయము. అందుచేత తన బాగోగులన్ని దైవానికి వదలటం కన్న గత్యంతరం లేదు. పూర్ణ శరణాగతి ఒక్కటే మార్గం. దైవానికి నిన్ను నీవు అర్పించుకో. అర్పణం అంటే నీ సర్వస్వాన్ని సంపూర్ణంగా దైవానికి అర్పించుకోవటం. అప్పుడు మానవునికి మిగిలి లేదు, తాను లేడు, తనది లేదు. దేహం తాను అనుకుంటున్నాడు కనుక దానిని ఈశ్వరునియికి అర్పించేయి. ఇంక మిగిలినదేమిటి? దేహము గూర్చిన చింత, విచారమూ ఇంక నీకుండవు. ఇప్పటిక చావు పుట్టుకలూ నిన్ను బాధించవు. భయపెట్టవు. భయ కారణము దేహమే అయినప్పుడు, అది తనది కాదు కనుక భయకారణం తొలగిపోతుంది. ఆత్మ ఈ విధంగా సిద్ధిస్తుంది. దాని ఫలము పరమానందము. గ్రంథ విషయమంతా ఇదే. దుఃఖ నివృత్తి, సుఖప్రాప్తి, శరణాగతి, కవేలానందానికి తేడాయే లేదు. ఇదే సంబంధము.

గ్రంథ ఫలం గురించి వివరిస్తూ, భగవాన్ 'గ్రంథ విషయ చింతన వలన నిత్యమూ, సర్వత్రా స్థితమైన జ్ఞానాన్ని పొందటము' అంటారు. పద్యం అమర్త్యుల ప్రశంసతో అంతమౌతుంది.

మూడవ పద్యంలో పంచేంద్రియాలు అంటే వాని సూక్ష్మక్రియలు (తన్మాత్రలు) వినుట, చూచుట, తాకుట, రుచి చూచుట, ఆఘ్రాటించుట. వీటన్నింటి కలయికే ఈ ప్రపంచము. గుణాల వలన అవి మారుతాయి. తమస్సు చేత స్థూల భూతములు, రజస్సు చేత కర్మేంద్రియములు, సత్త్వము చేత జ్ఞానేంద్రియములు, తన్మాత్రలు సూక్ష్మాతిసూక్ష్మ కణాలుగా ఎన్నటం సరికాదు. అది పూర్ణమయిన అవగాహన కాదు. అవి కేవలం శబ్ద స్పర్శ రూప రస గంధాల సూక్ష్మరూపాలు. అవి సకల విశ్వాన్ని కూర్చిన భాగాలు. ప్రపంచ సృష్టి అలాంటిది అంటూ వివరిస్తారు భగవాన్.

**అందరి మేలు కోరుకోవటమే మనకు మేలు**

నాల్గవ పద్యంలో అందరూ అంగీకరించే విషయముంది. అది ద్వైతానికి, అద్వైతానికి కూడా దాటిన స్థితి. కర్తృకర్మలను దాటి, జీవేశ్వరులకు అతీతంగా అన్ని భేదాలను అధిగమించినట్టిది. అది అహంకార రహితము. దానిని చేరుకోవాలంటే ఒక్కటే మార్గం. అది ప్రపంచాన్ని పరిత్యజించటం వల్లనే సాధ్యమవుతుంది అని వివరిస్తుంది ఈ పద్యం. ప్రపంచం అంటే దానిని గూర్చి ఆలోచించటం, తలపులు అని అర్థం. తలపులు పొడచూపక పోతే మనస్సు అణిగిపోతుంది. అప్పుడు కర్త లేదు, విషయము లేదు.

నిజానికి ఆత్మకి ఎట్టి బంధము లేదు. కాబట్టి విమోచనమూ లేదు. అన్ని బాధలూ అహంభావానికే.

సృష్టికర్తయైన బ్రహ్మ, సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతులు అనే నలుగురు మానస పుత్రులను తనకు మారుగా విశ్వసృజన చేయటానికి పుట్టించాడు. ఆత్మసిద్ధికై తాను తపమాచరించాలని అనుకున్నాడు. అయితే వారు నల్గురు అందుకు అంగీకరించక వారు తమ ఆత్మసాధనకై వెళ్ళిపోయారు. అట్టి వారికి దారిచూపే సద్గురువు అసామాన్యుడయిన యోగిరాజగు శివుడే. అతడే దక్షిణామూర్తి. పవిత్రమయిన వటవృక్ష నీడలో కూర్చున్నవాడు కూర్చున్నట్లే సమాధి గతుడైనాడు. ఆయన నిశ్చల శాంతిపూర్ణుడు. బ్రహ్మ మానసపుత్రులు నల్గురు దక్షిణామూర్తిని దర్శించిన క్షణమే ప్రభావితులైనారు. ఎల్లెడలా మౌనం నెలకొన్నది. సద్యఃఫలంగా వారు నల్గురూ సమాధినిష్ఠులయినారు. వారి సంశయాలన్నీ తేలిపోయాయి.

మౌనమే నిజమయిన ఉపదేశం. అదే పరమోపదేశం. అయితే పూర్ణమయిన పరిణితి కలవానికే అది తగినది. ఇతరుల దాని వలన పూర్ణ ప్రబోధం పొందలేదు. అలాంటి వారికి సత్య వివరణ కావాలి. అందుకై మాటలు కావాలి. కాని సర్వం వాగాతీతము. దానికి వివరణ అసాధ్యం. దానిని సూచించటము మాత్రమే సాధ్యము. అంతకు మించి చేయగల్గినది లేదంటారు భగవాన్.

జనులు మాయలో ఉన్నారు. ఆ మాయ పట్టు సడలితే వారికి సత్యం గోచరిస్తుంది. మాయ ఎలాంటి మిథ్యయో వారికి తెలియచెప్పాలి. అప్పుడే వారు ఆ మాయ నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నిస్తారు. అప్పుడు తప్పక వైరాగ్యం కలుగుతుంది. సత్యం కోసం అన్వేషణ ప్రారంభిస్తారు. అంటే ఆత్మ విచారము మొదలు పెడతారు. అది వారిని ఆత్మస్థితులను చేస్తుంది. శివుని అవతారమయిన ఆదిశంకరాచార్యుల వారికి జనులకు వారి స్వస్వరూపానందం తెలుసుకొనేలా చేయాలని కోరిక. మౌనంతో వారందరికి ప్రబోధించటానికి వీలుకాదని, వారు సత్యాన్ని చేసుకోవాలనే సంకల్పంతో దక్షిణామూర్తి స్తోత్రం రచించారు.

**సత్యమనే సూర్యుడిని అసత్యమనే మేఘాలు కప్పజాలవు**

మాయ స్వభావము ఏమిటంటే, అందరూ భోగవశులు. భోక్త, భోగ్యము, భోగము. భోగ్య వస్తువులు యథార్థములు అన్న భ్రాంతి దీనికి మూలం. మాయకు ఆధారం అహంభావము, ప్రపంచము, స్రష్ట. అవన్నీ ఆత్మకు వేరు కావు అని తెలుసుకుంటే ఆ మాయావరణము తొలగిపోతుంది.

దక్షిణామూర్తి స్తోత్రంలో మొదటి నాలుగు శ్లోకాలు ప్రపంచాన్ని ప్రస్తావిస్తున్నాయి. ప్రపంచం గురునికి వేరు కాదు. ఆయన ఆత్మయే శిష్యుడు సాధింప ప్రయత్నించేది. అంటే ఆయనకు శిష్యుని శరణాగతి. తరువాతి నాలుగు శ్లోకాలు జీవుని గూర్చినవి. జీవుని ఆత్మ గురుని ఆత్మకి అభిన్నమని తెలుపునవి. తొమ్మిదవ శ్లోకంలో ఈశ్వరుని, పదో శ్లోకంలో సిద్ధిని వివరించారు ఆచార్యులు. ఇది దక్షిణామూర్తి స్తోత్ర ప్రణాళిక.

**'విశ్వం దర్పణ దృశ్యమాన నగరీతుల్యం'** అన్నారు. ఇక్కడ దర్పణం అంటే ఏమిటి ? జీవిలోని అద్దం స్వయంభాసియైన ఆత్మ ప్రకాశమే. మహత్తత్త్వం పైన ప్రతిఫలిస్తుంది. ఆ ప్రతిఫలము మానసాకాశం లేక శుద్ధ మానసం. జీవి వాసనలను భాసింపచేసేది అదే. దాని నుంచే 'నేను', 'ఇది' అన్న భావనలు ప్రారంభమవుతాయి. ఈ శ్లోకాలు చదివినప్పుడు అందులో చెప్పిన బంధ మోక్షాదులన్ని సద్గురువు దక్షిణామూర్తివని పైకి అనిపిస్తుంది. అది నిజం కాదు. నిజానికి సద్గురునికి శిష్యుని శరణాగతిని ఉద్దేశించినవి అవి.

'నిర్గుణోపాసన కష్టం అని ఆపత్కరమని అంటారు' అనే వారితో భగవాన్ అంటున్నారు. ప్రత్యక్షాన్ని పరోక్షమని తలపోసి అనవసరంగా సంశయాన్ని కల్పించారు. ఆత్మకన్నా సన్నిహితమూ, సిద్ధమూ వేరేమున్నది?' సగుణోపాసన సులువుగా అనిపిస్తే నీవు దానినే చేయి అంటారు మహర్షి.

మృత్యువు సర్వసామాన్యమే. అది అందరికి సమానమే. దానికి భయపడి ప్రయోజనము లేదు. మనస్సులోని వాసనల ప్రాబల్యము వలన మానవుడు సహజంగానే చనిపోతాడు. ఆ భయం వలన వైరాగ్యం కలుగదు. అతడు దానిని వివేచించనూ లేదు.

ప్రతివానిలోని అహం చావలెనని భగవాన్ ఉపదేశం. దానిపై వారిని విచారించమంటున్నారు. అహంభావము ఉన్నదా, లేదా ? దానినే మననం చేస్తూ ఉంటే అధికాధికంగా అతడు అర్హత సంపాదించుకుంటాడు అంటున్నారు మహర్షి. *(సశేషం)*

**ప్రోత్సాహం కోసం ఎదురుచూడకండా ఉత్సాహంతో**
**మంచి పనులు చేస్తూ ముందుకు నడవాలి**

**లక్ష్యసాధనకు ప్రయత్నం ఆప కూడదు, వెనుతిరగ కూడదు**

**సందేశ భారతి**

# గురుదేవుల నిజమైన సందేశం

## (సెప్టెంబర్ 8వ తేది - గురుదేవుల జయంతి)

**ఆంగ్లమూలం - స్వామి చిదానంద** **అనువాదం : తిప్పరాజు కొండల్‌రావు**

పూజనీయులు, ప్రేమమయులు గురుదేవులు స్వామి శివానంద మహారాజ్ గారి పవిత్రమైన సమాధి మందిరంలో మనందరం ఆసీనులైన వున్నప్పుడు గురుదేవుల రెండు గొప్ప బోధనలు మన ముందు పెద్ద పెద్ద అక్షరాలతో దర్శనమిస్తాయి. **"మంచిగా ఉండు" ; "మంచిని చేయి".** మంచిగా ఉండు, మంచిని చేయి అని బోధించడానికే స్వామి శివానంద మహారాజ్ ఈ లోకానికి వచ్చాడా ? లేదా ఈ లోకానికి వచ్చి, జీవించి, సాక్షాత్కారం పొంది 'మంచిగా ఆండు, మంచిని చేయి' అన్న దానికంటే ఉదాత్తమైన దాన్ని సాధించమని ఆధునిక మానవాళికి ఒక బోధనను, ఒక సందేశాన్ని, ఒక శుభసందేశాన్ని అందించడానికి పూనుకున్నాడా ?

మనందరం గురుదేవుల శిష్యులం. ఈ విషయాన్ని తెలుసుకోవడం చాల ముఖ్యం. మనం ఏం చేయాలని వారు ఆశించారో ఆ విషయాన్ని తెలుసుకోవడం అత్యంత ప్రధానమైన విషయం. మనం మంచిగా ఉండి, మంచిని చేస్తే వారికి సంతృప్తి కలుగుతుందా లేక దాని కన్నా అధికంగా ఏమైన సాధించమని వారి అభిప్రాయమా ? అయితే, మంచిగా ఉండటానికి, మంచిని చేయడానికి ఆ ఇతర విషయానికున్న సంబంధం ఏమిటి ?

మీరు గురుదేవులను ప్రత్యక్షంగా దర్శించుకోకున్నా, వారిని చూడకున్నా, వారిని కలిసే అదృష్టం మీకు కలుగకున్నా, మీరు వారి బోధనలను చదివి, అర్థం చేసుకొని గురుదేవులు ఆశించిన విధంగా మీ జీవనశైలి మార్చుకొని, మీ ఆలోచనా భావనా సరళిని సరిచేసుకొని వారి బోధనలకనుగునంగా జీవిస్తూ, సత్కర్మలను ఆచరిస్తూంటే మీరందరూ గురుదేవుల శిష్యులే. తనదైన శైలిలో ఇలాంటి శిష్యరికం వికాససోపానంలో పై స్థాయికి చేర్చి ఆ గొప్ప అనుభవానికి దగ్గరిగా తీసుకెళ్తుంది.

అందుకే, మనం గురుదేవులను దర్శించకున్నా, వారి శిష్యులమని చెప్పుకునే మనందరం, వారికి మనకు మధ్య ఉపాధ్యాయ శిష్య సంబంధం ఉందని భావించే మనం, గురుదేవులను అనుసరించే శిష్యులుగా మనకు ఒక విషయంలో చాలా స్పష్టత ఉండాలి. "వారు ఏమి బోధించడానికి అవతరించారు. వారి సందేశం ఏమిటి, మనం ఏమి కావాలని వారు కోరుకునేవారు".

**పరమాత్మను స్మరించు - నిశ్చితంగా జీవించు**

ఈ విషయాన్ని తెలుసుకోవడానికి ఎన్నో మార్గాలున్నాయి. ముందుగా, మీరు గురుదేవులు రచించిన గ్రంథాలను శ్రద్ధగా అధ్యయనంచేస్తూ వారికి ఏంకావాలో అర్థమవుతుంది. అయితే, మీరొక సందిగ్ధావస్థలో పడి భ్రమకు, గందరగోళానికి గురికావచ్చు. వారి రచనల్లో స్పష్టత, స్వచ్ఛత, సరళత్వం, నిష్కపటం వున్నా ఆ రచనల ద్వారా సర్వం తెలుసుకున్నాను అని అంటే భ్రమలకులోనైనట్టుగా వుంటుంది. వారు రచించిన విషయాల విస్తారం అనిర్వచనీయం, అమోఘం. సరైన సూచన దొరకకపోవచ్చు. ప్రత్యేకమైన కాంతి కనబడకపోవచ్చు.

గురుదేవులు మన నుండి ఏం కోరుకున్నారో, మనం ఏం కావాలని ఆశించారో, ప్రత్యేకంగా ఏమి నేర్పించారో తెలుసుకోవడానికి మరో మంచి మార్గం ఉంది. మనల్ని మనం ఒక ప్రశ్న వేసుకుందాం. **"మంచిగా ఉండు, మంచినిచేయి"** అని బోధించడానికి మాత్రమే గురుదేవులు ఈ లోకానికి అరుదెంచితే, మలేసియాలో ఒక వైద్యుడిగా మంచిగా వుంటూ, రోగులకు, బీదలకు అపారమైన సేవచేస్తూ కాలం గడిపే గురుదేవులు అన్నీ వదులుకొని అక్కడి నుండి హఠాత్తుగా ఎందుకు వచ్చారు? చాలా కాలం వరకు ఎందరో బాధితులకు మంచినిచేస్తూ, అపారమైన సేవలనందించడానికి అనువైన విస్తారమైన క్షేత్రం వారికి అందుబాటులో వుండేది. మంచిగా ఉండటం, మంచిని చేయడమే వారు కోరుకుంటే మలేసియాలో ఆ సేవాక్షేత్రంలో సంతోషంగా వుండిపోయే వారు. అక్కడి వసతులన్నింటినీ వదలి, ఏ వసతులు లేని ఈ పల్లెటూరుకు ఎందుకు వచ్చారు? ఋషీకేశ్‌లో మంచిగా ఉండడానికి, మంచిని చేయడానికి తగిన వసతులు వాతావరణం ఆస్కారం లేవు.

మనం ఏం చేయాలని గురుదేవులు తలిచారో, ఆ విషయం తెలుసుకోవడానికి మరొక సులభమైన మార్గం వుంది. వారు తమ గ్రంథాల్లో వ్రాసిన అపారమైన విషయాల వ్యూహంలో పడి గందరగోళానికి గురికావద్దు. 1927 సంవత్సరం నుండే గురుదేవులు సాధకలోకానికి క్లుప్తమైన, సూక్ష్మమైన బోధనలనందించారు. తన తపస్సాధన తొలిదశలో తన కొరకై కొన్ని సూచనలను వ్రాసుకున్నారు. ఎవరైనా శ్రద్ధగల సాధకులు తన దరికి వస్తే, 'ఇది చేయి, ఇలా చేయి" అని చెప్పేవారు. తర్వాతి కాలంలో ఈ సూచనలను క్రోడీకరించి **"ఇరవై ముఖ్యమైన ఆధ్యాత్మిక సూత్రాలు"** గా సాధకులకందించారు, విస్తృతంగా ప్రచారం చేశారు. సమస్త ప్రపంచానికి ఇవి మూలమైన, ముఖ్యమైన బోధనలు.

ఆధ్యాత్మికత ప్రాధాన్యమైన ఈ ఇరవై సూత్రాలు సాధకులకు చాలా ముఖ్యమైన సూత్రాలు. ఇవి నైతిక, ధార్మిక సూత్రాలు కావు, ఆధ్యాత్మిక సూత్రాలు. సాధకులు మంచినిచేసే సామాజిక సేవకులుగా మాత్రమే ఉండకుండా, తమ జీవితంలో, తమ కార్యాచరణలో ఆధ్యాత్మికతను జోడించాలన్నదే గురుదేవుల కోరిక. ముందుగా, ప్రముఖంగా మనందరం

ఆలోచనలు ఉన్నతమైతే - ఆచరన మహోన్నతమగును

ఆధ్యాత్మిక జీవులుగా మారాలన్నదే గురుదేవుల ఆశయం. ఆధ్యాత్మిక జీవి అంటే ఆధ్యాత్మికతను పాటిస్తూ ఆధ్యాత్మిక లక్ష్యాన్ని చేరే వ్యక్తి. ఆ ఆధ్యాత్మిక లక్ష్యం ఈ ప్రపంచంలోని భాగం కాదు, ఈ లోకానికి అతీతమైనది. ఈ ప్రపంచం అంతా లౌకిక ప్రపంచం, ఆధ్యాత్మిక లక్ష్యం– ఆధ్యాత్మికమైనది. ప్రస్తుత మానవ జీవనానికి అతీతమైనది. ప్రాపంచిక మానవ అనుభవానికి అతీతమైనది.

ఈ ఇరవై ఆధ్యాత్మిక సూత్రాలను నిశితంగా పరిశీలిస్తే మంచిగా ఉండు, మంచిని చేయి అన్న అర్థంగల సూత్రాలు ఒకటో, రెండో, మిగతావన్నీ ఆచరణీయ ఆధ్యాత్మిక సూత్రాలు.

**వైరాగ్యం –** నీ అలవాట్లను తగ్గించుకో. కొన్ని వస్తువులను మాత్రమే దగ్గర వుంచుకో. సంతోషకరమైన, సంతృప్తికరమైన జీవితాన్ని గడుపు. కష్టాలకు, బాధలకు దూరంగా ఉండు.

**స్వయంపై ఆధారపడడం –** పనివారిపై ఆధారపడకు. నీపై నీవు ఆధారపడడమే గొప్ప సద్గుణం. నీ కొరకు నీవు పనిచేసుకో.

**వ్రతపాలన –** ఏకాదశి రోజు ఉపవాసం చేయి. లేదా పాలు, పండ్లు తీసుకో,

**స్వాధ్యాయం –** స్వాధ్యాయం చేయి. సక్రమంగా గీతాపారాయణం చేయి. రామాయణ, భాగవతాలను చదువు.

ఈ విధంగా ఇరవై సూత్రాలను పరిశీలిస్తే అవినైతిక పరిపూర్ణత్వానికి ఎదుగులకు సంబంధించిన సూత్రాలు. మొదటి నుండి ఆధ్యాత్మిక సాధనకు ప్రాధాన్యతనిచ్చిన సూత్రాలు. తొలి సూత్రమే.

**బ్రహ్మముహూర్తం –** ప్రతినిత్యం వేకువజామున 4–00 గంటలకే నిద్రలేవాలి. దీన్ని బ్రహ్మముహూర్తం అంటారు. భగవంతునిపై ధ్యానం చేయడానికి అనువైన వేళ. వాతావరణం అంతా సాత్వికతతో నిండి ఉంటుంది.

**జపం, ధ్యానం –** స్థిరాసనంలో కూర్చొని జపం, ధ్యానం చేయండి.

చివరగా గురుదేవులంటారు – "అన్ని శాస్త్రాల, అన్ని ధర్మాల, అందరు ఆచార్యుల అన్ని బోధనల సారం సాధనయే. గురుదేవులు నిరంతరం సాధనకు ప్రధాన్యతనిస్తూ వుంటే– మంచిగా వుండు, మంచిని చేయు అన్న విషయం ఎక్కడ వుంది ?

దీని తర్వాత గురుదేవులు ప్రపంచంలోని సమస్త మానవాళి శ్రేయస్సుకై అందించిన సాధనా తత్త్వం గురించి ఆలోచిద్దాం. మానవుని జీవాత్మ త్వరగా పరిణితి చెందడానికి అనువైన ఏడుతత్త్వాలు. ఈ బోధనల్లో కూడా ఎంలాంటి అరమరికలు లేకుండా, దృఢంగా, సూటిగా సాధనకు ప్రాధాన్యతనిస్తారు గురుదేవులు. ఇది సాధన తత్త్వం, సాధన సూత్రాలు. ఇరవై సూత్రాలకన్నా ఈ సాధనాతత్త్వంలో సాధనకు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చారు గురుదేవులు.

**అహంకారము పతనానికి మూలము**

మరో విషయం గురించి పదేపదే వివరించడానికి నేను వెనకాడను. అదే గురుదేవుల విశ్వ ప్రార్థన. అది ముఖ్యంగా ఆత్మ జ్ఞానానికి సంబంధించినది.

**"భ్రమలనరికట్టి మనస్సును నిగ్రహించుటకువలయు**
**ఆధ్యాత్మిక శక్తిని మాకనుగ్రహింపుము !**
**దురహంకార, కామ, క్రోధ, లోభ, మోహ, ద్వేషాదుల**
**నుండి మమ్ము తప్పింపుము.**
**దైవీసంపదలతో మా హృదయాలను నింపుము".**

ఇదంతా ఆత్మ విజ్ఞానానికి సంబంధించినదే. అందులో ఎలాంటి సందేహంలేదు. విశ్వ ప్రార్థనలో ఒక క్రమ విధానం, పద్ధతి వుంది. క్రమంగా మనం మన అంతర్ నేత్రం ద్వారా సర్వత్రా పరమాత్మను దర్శించగలం. దుర్గుణాలను పారద్రోలి సద్గుణాలను అలవర్చుకొని, మనలో పేరుకపోయిన కోరికలను, అల్ప నకారాత్మక భావనలను ఎదురుకోవడానికి తగిన ఆధ్యాత్మిక శక్తిని సంతరించుకొని సత్ప్రవర్తనలో నిలచిపోవడం – ఇదంతా ఆత్మవిజ్ఞానమే. ఇక్కడ మంచిగా వుండు, మంచిని చేయి అన్న విషయం ఎక్కడ అగుపడుతుంది ? అయితే అది తర్వాతి రెండు పంక్తులలో వస్తుంది. మామూల అర్థంతో కాకుండా చాలా ప్రత్యేకమైన శైలిలో వస్తుంది.

**"ఈ నామ రూపములన్నింటి యందు నిన్నే దర్శింతుముగాక !**
**ఈ నామ రూపములన్నింటియందు నిన్నే సేవింతుముగాక !**

ఇక్కడ మంచిగా వుండు, మంచినే చేయి అన్న బోధన మానవసమాజానికి కాని ప్రపంచానికి కాని అన్వయం లేకుండా నేరుగా భగవంతునితో, సర్వవ్యాపి అయిన విశ్వ జననీయ అస్తిత్వంతో అన్వయం చేయబడింది.

ఇతరులను సేవించు అన్న బోధనలలో కూడా ఒక ప్రత్యేకమైన, ఎలాంటి పొరపాటులేని, అప్రతిహితమైన ఆధ్యాత్మిక దృక్కోణం ఉంది. తర్వాతి నాలుగు వాక్యాలలో గురుదేవులు పూర్తిగా, దృఢంగా సాధనకు ప్రాధాన్యతనిస్తారు.

**"ఎల్లవేళల నిన్ను విస్మరించకుండా ఉందుముగాక,**
**నీ మహిమలనెల్లప్పుడూ కొనియాడెదముగాక,**
**నీ నామము నిరంతరం మా జిహ్వాగ్రములపై ఉండుగాక,**
**మేము కలకాలం నీయందే సుస్థిరంగా నెలకొని యుందుముగాక"**

గురుదేవులు తన గురించి మాట్లాడుతూ "నేను దిగజారిన వారిని పై కెత్తుటకు వచ్చాను ; బాధపడే వారి కన్నీరు తుడవడానికి వచ్చాను" అంటారు. గురు దేవులు ఒక

అందరిని ఆదరించేవారు ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటారు

ప్రత్యేక ప్రబలమైన నియమిత కార్యం కొరకే వచ్చాను అని తన గురించి చెపుతారు తప్ప నీ గురించి, నా గురించి చెప్పరు.

తన బోధనలతో సేవకు అత్యంత ప్రాధాన్యతనిస్తారు అందరితో మరీ మరీ చెబుతారు. **"నిస్వార్థ సేవలేని జీవితం వ్యర్థం. సేవ చేయని రోజు వృథా. నిస్వార్థసేవయే జీవనసాగరం".**

అయితే గురుదేవులు మరో విషయాన్ని కూడా చెప్పారు. "ధ్యానం లేని జీవనం ఎడారిలాంటిది". "ధ్యానంలేనిదే సాక్షాత్కరం లేదు, సాక్షాత్కారం లేనిదే మోక్షం లేదు". ఈ విధంగా గురుదేవులు నిస్వార్థతకు, సేవకు, భక్తికి, ధ్యానానికి సమానమైన ప్రాధాన్యతనిచ్చారు. అంతిమ లక్ష్యాన్ని చేరడానికి ఇవే గొప్ప సోపానాలు. నిస్వార్థ సేవకు అమితమైన ప్రాధాన్యతనివ్వడానికి కారణం – గురుదేవులు కోరుకున్న దానికి అత్యంత సన్నిహితమైన అనుబంధం కలదు. మనం చేయాలని వారు కోరుకున్నారు. ప్రజలను ఆధ్యాత్మికతవైపు ఆకర్షించడానికి, భగవత్ సాక్షాత్కారం, ఆత్మజ్ఞాన సముపార్జనయే మానవ జీవనం లక్ష్యం అని బోధించడానికే గురుదేవులు ఈ ఆధునిక యుగంలో అవతరించారు. ఆత్మ సాక్షాత్కారం వల్లనే లౌకిక, స్థూల జీవనం నుండి విమోచనం లభిస్తుంది. మనం అందరం ఆశించే శాంతి, ఆనందాలు దానివల్లనే లభిస్తాయి. అందుకే గురుదేవులు "భగవత్ సాక్షాత్కారమే మానవజీవన లక్ష్యం" అని పదే పదే ఘోషణచేసేవారు. గురుదేవులు ఆధునిక మానవాళిని జాగృతం చేస్తూ "ఓ మానవుడా ! మేలుకో ! ఆత్మసాక్షాత్కారం, భగవత్ సాక్షాత్కారమే మన జీవనలక్ష్యం. నీ అంతరంగంలోని ఆధ్యాత్మిక లోతును గుర్తించు. నీవు జనన మరణాలుగల మామూలు జీవివికాదు. నీవు శాశ్వతమైన, అవినాశి అయిన అస్తిత్వానివి. విశ్వజననీయ చైతన్యంలో అంశవు" అని పదే పదే బోధన చేసేవారు.

ఏ శిష్యుడైన మంచిగా ఉండు, మంచిని చేయి అనే భావనలో బందీ అయిపోయి ప్రవర్తిస్తూ వుంటే" ఓ శిష్యా! నీవు ఒక మూర్ఖుడవు. ఈ అమూల్యమైన మానవజన్మ ధ్యానం చేయడానికి, భక్తిని పెంపొందించుకోవడానికి, జపం చేయడానికి, భగవత్ సాక్షాత్కార సాధనకై నీకు ప్రసాదింపబడినది. దీనిని సద్వినియోగం చేసుకో !" అని మందలించేవారు.

గురుదేవులు ఏమి నేర్పడానికి వచ్చారు అని ప్రత్యేకంగా ప్రశ్నించవచ్చు. ఇదే ప్రశ్నను ఎందరో ఋషులు, మునులు, మహాత్ములను అడిగారు. దక్షణేశ్వరముని అయిన శ్రీరామకృష్ణ పరమహంసను వారి అంతేవాసులు ఈ విధంగా ప్రశ్నించారు. "స్వామీ ! ఈ సమాజంలో బ్రతుకుతున్నప్పుడు మా బాధ్యత ఏమిటి ? అన్నార్తులను ఆహారం అందించడం, పేదలకు వస్త్రాలు అందించడం, వితంతువులను, అనాథలను ఆదుకోవడం మా విధి కదా ?" దానికి రామకృష్ణుల వారు సమాధానమిస్తూ "అది వాస్తవమే. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఏమి తప్పులేదు. కాని, మీరు సాధనచేసి భగవత్ సాక్షాత్కారం పొందడానికే పరమాత్మ

**లక్ష్యం లేని జీవితం గవ్వతో సమానం**

మిమ్మల్ని ఇక్కడికి పంపాడన్న విషయాన్ని విస్మరించవద్దు. అదే మీ అంతిమ లక్ష్యం కావాలి. మీకు మానవ జన్మనివ్వడానికి ఇదే అత్యంత ప్రాధాన్యమైన కారణం. మిగతా విషయాలు రెండవ ప్రాధాన్యతను పొందుతాయి. మీరు ముందు తీవ్రమైన, విస్తృతమైన జపం, సాధన, యోగా ధ్యానం చేయండి. ఆ తర్వాత సమయం ఉంటే దానధర్మాలకు ఇతరులకు సహాయం అందించడానికి వినియోగించండి. కాని ఇతరులకు సహాయం చేయడమే మీ జీవన ప్రయోజనం అని భావించకండి. సహాయం చేయడానికి మీరెవరు ? ఎవరికి సహాయం అవసరమో వారికి భగవంతుడు సహాయం అందించలేడా ? "అతడు" ఈ సహాయం చేయలేదని అనుకోకండి. 'అతడు' రోగులకు సేవ చేయలేడనీ, పేదవారికి సహాయం అందించలేడనీ, మీరే ఏమో చేయాలన్న ఆలోచనలో వుండకండి. ఇతరులకు సహాయం అందించాలనే అత్యాశ ఒక విధమైన మాయయే. అహంకార పూరితమాయ" అని సందేశాన్ని అందించాడు.

దీనికి ఒక అపురూపమైన ఉదాహరణనిచ్చారు. ఒక వ్యక్తి ఎన్నో వ్యయప్రయాసలకు, సుదీర్ఘ ప్రయానానికి ఓర్చుకొని భారతదేశంలోనే అత్యంత పవిత్రమైన కాశీ పట్టణం వెళ్లారు. పవిత్రమైన గంగానదిలో స్నానం చేసి శ్రీ విశ్వేశ్వరుణ్ణి దర్శించుకోవాలని అతని అభిలాష. గంగానదిలో స్నానం చేసిన తర్వాత దేవాలయం వైపు నడక సాగించారు. దారిలో ఎంతో మంది బిచ్చగాళ్లు అగుపడ్డారు. "నేను ఈ పవిత్రమైన స్థలానికి వచ్చాను. నేను దయ, కరుణతో కొంతదానం చేయాలి" అని తలుస్తూ బిచ్చగాళ్లకు చిల్లర పైసలు వేస్తూ నడిచాడు. అతడు చేరేవరకు ఆరోజు ఆలయం మూసివేయండింది. దర్శనం లేదు. అతడు ఎలాంటి మూర్ఖుడు ! ఎంతో సమయాన్ని, డబ్బును వెచ్చించి, ఎంతో దూరం నుండి ప్రయాణం చేసి శ్రీ విశ్వేశ్వరుణ్ణి దర్శించుకోవాలనే తన ప్రయాణ ప్రయోజనాన్ని మరిచిపోయాడు. యాత్రికుడు నేరుగా దేవాలయానికి వెళ్లి భగవద్దర్శనం చేసుకొని ఆ పైన దానధర్మాలకు పాల్పడాలి.

ఇంతకీ అసలు సమస్య ఏంటంటే మన ప్రయాణం యొక్క ప్రయోజనాన్ని విస్మరించి భగవంతుని దర్శనం లేకుండానే తిరిగి వెళ్తాము. గురుదేవులు అపారమైన ముందు చూపుగల ఋషి. "భగవత్సాక్షాత్కారమే మానవజీవన లక్ష్యం. దీన్ని మరచిపోకండి. 'అతని' అనుగ్రహం కొరకు నిరంతరం శ్రమించండి. 'అతని' దర్శనానికి తపించండి. భగవత్సాక్షాత్కారమే మీ జీవన ప్రయోజనం. మిగతాది అంత ముఖ్యం కావు" అంటారు గురుదేవులు. జీవితంలో తొలి తపన మీ లక్ష్య సాధన కావాలి. మంచిగా వుండటం, మంచిని చేయడం మీ సాధనను అనుసరిస్తాయి.

*(సశేషం)*

**సరళ స్వరూపులే - సత్య స్వరూపులు**

గేయ భారతి

# గురు స్తుతి

(సెప్టెంబర్ 5వ తేది ఉపాధ్యాయ దినోత్సవం)

- యోగరత్న డా॥ శశిరేఖారెడ్డి

భారత దేశాచార్యులకు సమస్త జగత్ గురువులకు
పదహారు విద్యల వేత్తలకు అరవై నాలుగు కళల విజ్ఞులకు
విశ్వంలోని శిష్యులందరు ఇస్తారు హారతులు ॥1॥

తల్లిదండ్రులు జన్మకారకులు ఉపాధ్యాయులు మార్గదర్శకులు
క్రమశిక్షణనిస్తూ, తీర్చిదిద్దుతూ, సమాజానికిస్తారు శిష్యరత్నాలు
విశ్వంలోని శిష్యులందరు కీర్తిస్తారు గురు మహిమలను ॥2॥

చిన్న పెద్దా పేద గొప్ప, జాతి భేదములు ఏవిలేక
అందరికీ సమాన బోధన బాల్యం నుండి అనుగ్రహిస్తారు
విశ్వంలోని శిష్యులందరు అందిస్తారు గురువుకు ప్రణామాలు ॥3॥

గురువు లేనిదే చదువులు లేవు ; గురువు లేనిదే జీవితం లేదు
విశ్వంలోని అనంత విద్యలు, మానవాళికి దివ్యమార్గాలు
విశ్వంలోని శిష్యులందరు కొడతారు గురువుకు జేజేలు ॥4॥

దానాల్లోకి గొప్పది విద్యాదానం, గురుదేవులందిన అపూర్వ జ్ఞానం
ఎవ్వరూ దోచుకోలేని తరగని సంపద, విద్యార్థులకది శాశ్వత ఆభరణం
విశ్వంలోని శిష్యులందరూ చేస్తారు గురువుకు పాదాభివందనాలు ॥5॥

**ప్రతి ఫలాన్ని ఆశించకుండా సమాజ శ్రేయస్సు కొరకు చేసే పనులు పుణ్య కర్మలు అనబడతాయి**

ఎంత కోల్పోయినప్పటికీ భవిష్యత్తు మిగిలే ఉంటుంది

# స్వధర్మాన్ని సంరక్షించాలి

**- ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి**

**"స్వధర్మేనిధనం శ్రేయః"** అనే గీతా వాక్యాన్ని మనం వింటుంటాం. స్వధర్మంలో మరణమైనా శ్రేయమే అని ఆ శ్లోకపాదం అర్థం.

స్వధర్మమంటే మతమనీ, సంప్రదాయమనీ, తన విధి అనీ, కర్తవ్యమనీ తాను చేసేపని అనీ, తన గుణమనీ . . . ఇలా, అర్థాలు ఎన్నో ఆ అర్థాలకు వ్యాఖ్యానాలు ఎన్నో! ఎందరో వ్రాశారు. అగ్నికుండే వేడి, నీటికుండే చలువ ఇవి కూడా వాటి వాటి ధర్మాలనే కొందరి అభిప్రాయం.

అశోకవనంలో తనను సతాయిస్తున్న రావణాసురునితో నీవు ధర్మం తప్పి వ్యవహరిస్తున్నావు అని సీత అన్నది. రాక్షసులకు పరధనాపరహణం, పరదారాపహరణం స్వీయధర్మమే అవుతుంది ; అందువల్ల నేను నా ధర్మాన్ని నిర్వర్తించానే తప్ప ధర్మం తప్పి వ్యహరించలేదు అన్నాడు రావణుడు.

రావణడన్న ఈ మాట రాక్షసులందరి (ఆ జాతి) సమష్టిధర్మమే అని భావిస్తే రాక్షసుల్లోనూ మహాత్ములైన బలిచక్రవర్తులు, ప్రహ్లాదులు మిగిలేవారు కారు ; చరిత్ర నిర్మాణకర్తలుగా ఈ నాటికీ మార్గదర్శకులుగా ఉండేవారు కారు. అందువల్ల ఆనాడు రావణుడన్న ఆ మాట రావణుని స్వీయధర్మమే గాని జాతి సమష్టి ధర్మంకాదని తెలుస్తూనే ఉంది.

సమష్టి ధర్మం చట్టం లాంటిది. అయితే ఒక్కోసారి స్వీయ (వ్యక్తి) ధర్మం చట్టం కన్నా శ్రేష్ఠంగా కనిపించవచ్చు. అది యెలా ఉంటుందో ఒక ఉదాహరణ ద్వారా పరిశీలిద్దాం.

ఒక యువతి సినిమాలో నటిస్తున్నది. హావభావ విలాస ప్రదర్శనలో ఏనాడూ ఆమె వెనుకంజ వేయలేదు. నటనతో జీవిస్తున్నది.

ఖోస్లా కమీషన్ మన సినిమాల్లో నటులు ముద్దులు పెట్టుకోవచ్చు అని తీర్మానించింది. అది చట్టమయ్యింది. ముద్దు పెట్టుకోవడం తన కిష్టం లేదన్నది నటి. తప్పదు నటించాల్సిందే అన్నాడు దర్శకుడు. ఇది భారతీయ సంస్కృతికి విరుద్ధం అన్నది ఆ యువనటి. సినిమా

సంస్కృతి (చట్టం) ఇది అంగీకరించింది. అందువల్ల మీరు, మేము చెప్పిన విధంగా నటించాల్సిందే అన్నాడు దర్శకుడు.

"నా మనస్సు ఇలాంటి నటనకు అంగీకరించడం లేదు ; ఇది నా స్వధర్మం ; నా స్వధర్మాచరణంలో నేను మరణాన్నయినా అంగీకరిస్తాను ; అదే నాకూ నా సమాజానికి శ్రేయస్సు కలిగిస్తుందని భావిస్తాను ; నేను భావించినదాన్ని ఆచరిస్తాను ; నలుగురూ ఆచరించాలని ఆశిస్తాను. నేను ఆశించే ఈ స్వీయధర్మం జాతిహిత కారకమనీ దేశహిత కారకమనీ నేను భావిస్తాను. ఎయిడ్ రోగమనే భయంకర మహమ్మారి విశ్వాన్ని కంపింపజేస్తున్న ఈ తరుణంలో నా స్వీయధర్మమే విశ్వధర్మం కావాలని కోరుకొంటున్నాను . . . " అని ఆ యువనటి గట్టిగా వాదించింది.

ఆ దర్శకుడు తన వాదనను అంగీకరించకపోతే నటి వృత్తిధర్మాన్నే తాను వదలివేస్తానన్నది. ఇలాంటి ఉదాహరణలెన్నయినా ఇవ్వచ్చు.

సమష్టి అంగీకరించిన వృత్తి ధర్మం కన్నా వ్యక్తి ధర్మమే గొప్పదని యువనటి ఉదాహరణ తెలిపింది, పరధనాపహరణం, పరదారాపహరణం సమష్టి ధర్మం కాదని, అది వ్యక్తి ధర్మంగా ప్రచారించుకొన్న ఇంద్రియ లౌల్యమనీ, అందువల్ల పదిమందికి మేలు కలిగించే సమష్టి ధర్మమే గొప్పదని రామాయణంలోని పాత్రల ప్రవర్తనల ద్వారా అర్థమవుతుంది.

ప్రజాస్వామ్యంలో అధిక సంఖ్యాక ప్రజానీకం అభిప్రాయమే సమష్టి ధర్మమవుతుంది. భారతదేశం లాంటి దేశంలో పాలకులు మొదటి నుండి అల్ప సంఖ్యాకుల సంతృప్తి నిమిత్తం అధిక సంఖ్యాకుల హక్కులను బలిపెట్టడం జరుగుతుంది. విదేశీయులైన ముస్లిం పరిపాలకుల కాలంలో అణచబడ్డది అధిక సంఖ్యాకులే. ఇవాళ కూడా అణచబడుతున్నది అధికసంఖ్యాకులే. ఆనాడేమో మతం పెత్తందారీతనాన్ని ఈ దేశీయుడు భరించాల్సి వచ్చింది. ఇవాళమో కుహనా సెక్యులరిష్టు ధాష్టీకాన్ని భరించాల్సి వస్తుంది. వాస్తవాలు అణగదొక్కుతూ శివ, రామ, కృష్ణతత్త్వాన్ని మతవాదంగా ప్రచారం చేయడానికి కూడా ఈ కుహనా సెక్యులిరిస్టులు వెనుకంజ వేయడం లేదు. ✶

**ధనం పరులపాలు - కుటుంబ సభ్యులు, బంధువ్వులు, స్నేహితులు శ్మశానం వరకు - శరీరం చితిపైకి - కర్మ ఫలం మాత్రమే వెంటవస్తుంది.**

స్వార్థం అనర్థదాయకం

బోధనా భారతి

# జీవుడా మేలుకో!

- బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి

1) శాస్త్రవాక్యము వినుమురోరన్నా
వినిన వాక్యము, ఎల్లవేళల స్మరణచేయన్నా
విన్నదానిని స్మరణచేయుచు
భావమంతయు గట్టిపరచుచు
ధ్యాననిష్ఠచె హృదయమందున
ఆత్మదేవుని గాంచు రయమున
తత్త్వసారము తెలిసికోరన్నా
సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా !

మనుజులు క్రొత్త ప్రాంతములకుగాని, క్రొత్త దేశములకుగాని వెడలునపుడు ఆయా ప్రదేశములను చేరుటకు మార్గమును ముందే తెలుసుకొందురు. లేదా దారి తెలిసినవారిని అడిగి కనుగొందురు. అట్టుకాక స్వతంత్రించి, ఏకాకిగ, ఇతరుల సలహాలను గైకొనుకుండ ప్రయాణించుచో మధ్యలో మార్గము తెలియక అవస్థ పడవలసినవచ్చును.

అదే విధమున జీవుడు ఆత్మసామ్రాజ్యమును చేరుటకు మోక్షప్రయాణమునకై సంసిద్ధుడగుచున్నాడు. బ్రహ్మధామము ఎచటగలదో, దానినిచేరుట ఎటులనో అతడెఱుగడు. కనుక అతడు శాస్త్రవాక్యమునుగాని, బ్రహ్మర్షులైన మహాత్ముల ఉపదేశములను గాని అలకించవలెను. దైవవాక్యములను, గురువాక్యములను ఎల్లవేళల స్మరణగావించుచు, తత్త్వమార్గమును చక్కగ ఆకళింపుచేసుకొనవలెను. మోక్షసామ్రాజ్యము హృదయమందేగలదని, అద్దానికొరకై చిత్తశుద్ధిని, ఇంద్రియ జయమును, భక్తిశ్రద్ధలను సంపాదించవలెనని సచ్ఛాస్త్రముల ద్వారా, సద్గురువు ద్వారా యెఱింగి జనులు ధ్యాననిష్ఠను అభ్యసించుచు లక్ష్యసిద్ధిని పొందవలెను. ఆత్మదేవుని దర్శించి బ్రహ్మానుభూతినొంది జన్మసాఫల్యత నొందవలెను. ఆధ్యాత్మిక గ్రంథముల యొక్క శాస్త్రముల యొక్క ఆశ్రయము, సద్గురు భక్తి ముముక్షువులకు గొప్ప సహాయకరములుగా వున్నవి.

✶

మనిషి తెలుసుకున్నది రవ్వంత - తెలుసుకోవలసినది కొండంత

కాబట్టి ఓ జీవుడా ! శాస్త్ర బోధను, గురువాక్యమును అనుసరించు ! అజ్ఞానాంధకారము నుండి, సంసారఘోరారణ్యము నుండి వెలుపలకు వచ్చేయ్. నీ గమ్యమేమిటో, నీవెవరో, నీ నిజప్రదేశమేదియో గుర్తెరుగు. భగవద్గీత యోగవాసిష్ఠాది సచ్ఛాస్త్రములను పఠించు. శాస్త్రవాక్యములను నిరంతరము మననము చెయ్. ధ్యానబలముచే, బ్రహ్మనిష్ఠచే ఆత్మభగవానుని దర్శించు. మోక్షధామమును చేరి పరమసుఖమును అనుభవించు.

**2) అన్న శుద్ధియు అవసరంబన్నా**
**జీవితంబున అన్నదోషము లేకయుండన్నా**
**మితముగాను హితముగాను**
**సాత్త్వికంబు వెలయునట్టి**
**భోజనంబుచె చిత్త మెంతయొ**
**శుద్ధపడునని నమ్ము శీఘ్రము.**
**తత్త్వసారము తెలిసికోరన్నా**
**సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా !**

రాజసికము, తామసికము అగు భోజనమును స్వీకరించినచో మనుజుడు రజోగుణ, తమోగుణముల ఫలితములనే బడయును. అశాంతినే, దుఃఖమునే పొందును. అట్లుకాక సాత్త్వికాహారమును, యుక్తాహారమును గైకొనినచో శాంతిని, సుఖమును అనుభవించును. అత్తరి అతని చిత్తము నిశ్చలముగ, నిర్వికారముగ వెలయగలదు. మనోనిశ్చలత పారమార్థిక సాధకులగు జనులకు ఎంతయో అవసరము. **"తస్మాదన్నమయం మనః"** ఆహారము యొక్క సూక్ష్మాంశమే మనస్సుగ ఏర్పడును. అన్నశుద్ధి వలన, శరీరారోగ్యము, చిత్తశుద్ధి తప్పక సంభవింపగలవు. చిత్తనైర్మల్యము కొరకై జపధ్యానాది సాధన కూడ సలుపుచు మానవుడు అనతి కాలములోనే జీవితలక్ష్యమగు భగవద్దర్శనము నొందగలడు.

ఓ జీవుడా ! సంసారవ్యామోహమను అజ్ఞాన నిద్రనుండి మేలుకో ! వివేక వైరాగ్యవంతుడవై సద్గురుదేవుని సమీపించు. గురుశుశ్రూషగావించు. తత్త్వదర్శనమునకై, బంధవిముక్తికై మార్గమును తెలుసుకో. ఆహారవిహారాదులందు శాస్త్రోక్త రీతివ్యవహరించు. రాజసికాహారమును, తామసికాహారమును త్యజించు తద్వారా చపలత్వమును, అశాంతిని, దుఃఖమును తొలగించుకో. సాత్త్వికాహారమును, హితకరమైన ఆహారమును, దైవార్పితాహారమును, న్యాయార్జితాహారమును స్వీకరించు.

అన్నశుద్ధిని కలిగియుండి జీవితమున ఆహారదోషములను నివారించుకో. యుక్తాహారవిహారుడవై, దృశ్యసంకల్పములన్నిటిని వదలి, ఆత్మయందు, దైవమందు చిత్తమును ప్రవేశపెట్టు. తత్త్వానుభూతిని బడసి జన్మసాఫల్యతనొందు. ✶

**తక్కువ మాట్లాడు ఎక్కువ పని చేయి**

భజన భారతి

# భజన శాయగబూనినాను (ఆట తాళం)

- రాకమచెర్ల వేంకటదాసు

పల్లవి॥ భజన శాయగ బూనినాను । శ్రీరామ నామ ॥
భజన శాయగ బూనినాను
భజియించెద దు-ర్భవములు దొలుగగ
సుజన సంఘములు - సొంపు వహింపగ ॥భజన॥

1) చ॥ కామాది గుణములెల్ల విడిచి - మోహాముదుడిచి
పామర మార్గములగడిచి
వేమరు నామది - ప్రేమవహింపగ
రామ రామ శ్రీరామయనినే ॥భజన॥

2) చ॥ విష్ణుడే దైవమని దలచి - సద్గురుని గొలిచి
విమల వైరాగ్యమున నిలిచి
తృష్ణ దీర నవతోయజలోచన
కృష్ణ కృష్ణ శ్రీ-కృష్ణాయనినే ॥భజన॥

3) చ॥ అరవేని భక్తి నావరించి-పరిపూర్ణ నిశ్చల
పరతత్త్వ యోగమే సాధించి
పరిపరి విధముల - తెరువ్వల కరుగక
నిరతము శ్రీహరి - హరిహరి యనుచును ॥భజన॥

4) చ॥ దాసభావము మదిలో నమ్మి - రాకమచెర్ల
వాసుని యందు మనసు గుమ్మి
వాసిగ ననుదయజేసి బ్రోవగల
వాసుదేవ శ్రీ-వాసుదేవయని ॥భజన॥

మనం దైవ సృష్టి - ధనం మానవ సృష్టి

ప్రార్థన భారతి

# హనుమాన్ చాలీసా - 16

- అను, వ్యాఖ్య : ఆచార్య కసిరెడ్డి

**హింది :** తుమ ఉపకార సుగ్రీవహిం కీన్హా ॥
రామ మిలాయ రాజ పద దీన్హా ॥

**తెలుగు :** రామ సుగ్రీవులకు మైత్రి కూర్చినవాడు,
రాజ్యాధికారమ్మురా, కృషించినవాడ.

**భావం :** శ్రీరామ సుగ్రీవులకు ఉపకారం చేసినవాడవు నీవు (మైత్రి) కుదిర్చినవాడవు. సుగ్రీవునికి రాజ్యాధికారం సంప్రాప్తించేందుకు నీవు ఎంతో కష్టపడ్డావు (శ్రమించావు).

**వ్యాఖ్య :** లోకమాత సీతాదేవిని రావణుడపహరించాడు. రాముడు సీతాన్వేషణానికి తమ్ముడు లక్ష్మణునితో బయలుదేరాడు. అప్పటికే రాజ్యాన్నీ భార్యను పోగొట్టుకొని, వాలిచేత పరాభవింపబడి సుగ్రీవుడు ఋష్యమూకంపై ఉన్నాడు.

శ్రీరామ సుగ్రీవులను కలుపడంవల్ల ఇరువురు ఆశించినవి పొందగలుగుతారు. అందుకే పంపాసరోవరం దగ్గరఉన్న రామలక్ష్మణులను తన భుజాలపై కూర్చొనబెట్టుకొని ఋష్యమూకానికి తెచ్చాడు. అగ్ని సాక్షిగా శ్రీరామ సుగ్రీవుల మధ్య స్నేహబంధమేర్పడింది. ఈ స్నేహమిలా కలుగడానికి కారకుడు ఆంజనేయస్వామియే. శ్రీరామసుగ్రీవుల మైత్రి కారణంగా సీతాన్వేషణం జరిగింది ; రావణుడు మరణించాడు ; సీత చెరవీడింది.

ఇవన్నీ జరగడానికి ముందే సుగ్రీవునికి రాజ్యం లభించింది ; వాలి అంతఃపురంలో ఉన్న 'రుమ' సుగ్రీవుని అంతఃపురానికి వచ్చింది. శ్రీరామసుగ్రీవుల స్నేహం ఇన్ని ప్రయోజనాలు నెరవేర్చింది. ధర్మం జయించింది ; అధర్మం నశించింది. హరుని అంశలో జన్మించిన శక్తిమంతుడూ, ధీమంతుడూ అయిన హనుమంతుని వల్లనే ఇవన్నీ జరిగాయి అని చాలీసాలో తులసీదాసు అంటున్నాడు.

✶

త్యాగము అదృష్టమునకు ఆధారము

దివ్య భారతి

# హిందూ మతాన్ని రక్షించండి

- ఆకుల రామయ్య

**సిరిగల వారికి నోపును**
**తరుణుల పదహారువేలు పరిణయమాడన్**
**తిరిపెమున కిద్దరాండ్రా**
**పరమేశా గంగ విడువు పార్వతి చాలున్**

హాస్యమునకైనను, పరిహాసమునకైనను, పరమపవిత్రమైన, పూజనీయులైన మన హిందూ దేవతలను కించపరిచేవిధంగా, చులకనగా, మాటలలోగాని, వ్రాతలోగాని ప్రదర్శించకూడదు. కాని ఒక ప్రబుద్ధుడు, సాక్షాత్తు పరమేశ్వరుని భిక్షపతిగాను, విష్ణుమూర్తిని లక్ష్మీపతిగాను (ధనవంతునిగా) పోల్చాడు. అడుక్కుతినే వానికి ఇద్దరు భార్యలు అవసరంలేదు. ఇద్దరు భార్యలను పోషించే తాహతులేదు, కావున, గంగను వదిలేసి పార్వతమ్మతో కాపురం చేయుమని, తోటి మానవునికి సలహా ఇచ్చినట్లుగా ఉచిత సలహా ఇచ్చాడు. భక్తి ప్రపత్తులతో పూజించవలసిన పురాణ పురుషులను ఈ విధంగా చులకనచేసి, కించపరచడం మహాపాపము, నేరము. పరమపావనమూర్తి పరమేశ్వరుడు భిక్షమడిగేది భక్తి, భక్తిచేసిన వారికి బదులుగా ఇచ్చేది ముక్తి. ఈ మాత్రం ఇంగిత జ్ఞానం లేకుండా, పరమేశ్వరుని పామరునితోపోల్చి పరిహసించడం మహాపాపము. ఇట్టి అవివేకమైన అర్థరహితమైన, ఘోరమైన, హీనమైన రచనను హిందువులందరు ముక్తకంఠంతో ఖండించాలి.

ఈ రోజుల్లో, మన తెలుగు సినిమా కవులు కూడా, కొన్ని సినిమా పాటలు, పరమ పూజనీయులైన పరమేశ్వరునిపై, గణేశ్ భగవానునిపై పరిహాసంగా, చులకనగా వ్రాసి మన సనాతన హిందూ మతానికే తలవంపులు తెచ్చేవిధంగా దోహదం చేస్తున్నారు. పశ్చిమ దేశాలలో, క్రైస్తవులు, మన దేవతలను కించపరచే విధంగా, పాదరక్షలపై హిందూ దేవతల చిత్రాలను వేసి, అవహేళనచేసి ఆనందిస్తున్నారు.

ఇట్టి పరిస్థితులలో, భారతదేశములో బ్రతుకు కొనసాగిస్తూ క్రైస్తవ మతంలోకి మారిన, దళితుడనని చెప్పుకునే ఒక దుర్మార్గుడు, హిందువులు ఆరాధ్య దైవములైన శ్రీ సీతారాములను,

**ధర్మము యొక్క నిజమైన అర్థం "ధారణ" (ఆచరణ)**

సహించరాని కర్ణకఠోరమైన మాటలతో, దుర్మార్గముగ దుర్భాషలాడి, తానొక హీరోగా చెలామణి కావాలని అభిలషిస్తున్నాడు. అట్టి దుర్మార్గుని హీనమైన వైఖరిని సమస్త హిందుజాతి ముక్తకంటంతో ఖండించి తూలనాడుచున్నది. క్రైస్తవులు మాయమాటలతో, పచ్చి అబద్ధాలతో, అమాయకులైన, నిరక్షరాస్యులైన హిందువులను మభ్యపెట్టి, బలవంతంగా క్రైస్తవ మతంలోకి మారుస్తున్న విషయం అందరికీ తెలిసినదే. ఈ విధంగా క్రైస్తవులు, భారతదేశాన్ని తమ అధీనములో తీసుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఈ యథార్థమును సమస్త హిందువులు గమనించి జాగ్రత్తపడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఇట్టి విషమ పరిస్థితులలో, హిందువులందరు ఐక్యతతో కృషిచేసి, మన సనాతన హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అందుకే తెలుగు సినిమా కవులుగాని, వికటకవులుగాని, కపటకవులుగాని, హిందూ సంప్రదాయానికి విరుద్ధంగా, హిందూ దేవతలను కించపరిచే విధంగా, సినిమాలలో గాని, వ్రాతలలోగాని మాటలలో గాని ప్రదర్శించకూడదు. అలా చేసినచో శిక్షార్హులు.

**లోకాః సమస్తాః సుఖినోభవంతు** ✶

**మహనీయులెవరూ విజయ శిఖరాలను ఒక్క అడుగులో, ఒక్క రోజులో అధిరోహించలేదు, ప్రపంచమంతా గాఢనిద్రలో, విశ్రాంతిలో ఉన్న సమయంలో ఎన్నో సుఖాలు వదులుకుని ఒక్కొక్క అడుగూ కష్టపడుతూ పైకి పాకారు.**

✶ ✶ ✶

**ప్రపంచంలోని సమస్యలు పెరుగుతూనే ఉంటాయి. వాటిని ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాలను పెంచుకోవటమే మనం చేయవలసినపని.**

పేరు ప్రతిష్ఠల త్యాగమే గొప్ప త్యాగము

భాగవత భారతి

# నారాయణీయ సంక్షిప్త వివరణము

*(గత సంచిక తరువాయి)* - **శ్రీమతి హేమలతా బాలసుబ్రహ్మణ్యం**

**24) ప్రహ్లాద చరిత్రము –** శ్రీమన్నారాయణుడు యజ్ఞవరాహరూపము, దాల్చి, హిరణ్యాక్షుని చంపగా అప్పుడతని సోదరుడైన హిరణ్యకశిపుడు పరమాత్మనే వధించుటకొఱకు సృష్టికర్తయైన బ్రహ్మను గూర్చి ఘోర తపమాచరించి ఆయన నుండి దేవతలు మానవులు మృగాదులవలనగాని రాత్రి, పగలందుగాని తనకు మరణము సంభవించరాదని వరములు పొంది త్రిలోకములను జయించి వరగర్వముతో తిరుగుచుండగా అతనికి ప్రహ్లాదుడనే మగశిశువు, తల్లి గర్భములో నుండగానే నారదుల వారిచేత ఉపదేశమునంది (నారాయణ మంత్రమును) విష్ణుభక్తి పరాయణుడై జన్మించి పంచవర్షప్రాయుడై, హరిస్మరణములోనే మునిగియుండెను. ఆ బాలుని ఆ స్మరణము నుండి మరల్చుటకు తండ్రి మంచిమాటలతోను పరుషవాక్యములతోను మార్చుటకు ప్రయత్నించి విఫలుడై శూలములతో పొడిపించెను. దిగ్గజములచేత త్రొక్కించెను. మహాసర్పములతో కరిపించెను. ఆహారమివ్వక మలమల మాడ్చి విషాహారమును తినిపించి బాధించెను. కాని ఆ బాలుడు శ్రీహరిస్మరణమును వదలకుండెను. అప్పుడు విసిగిపోయిన హిరణ్యకశిపుడు ‘‘సర్వాంతర్యామియైన ఆ శ్రీహరి ఈ సభాస్తంభమునందు కలడా ?’’ యని ఆ స్తంభమును తనగదతో చీల్చెను.

**25) శ్రీ నరసింహావతారము –** ఎప్పుడైతే తన గదాఘాతముతో ఆ స్తంభమును చీల్చెనో అప్పుడాస్తంభమును చీల్చుకొని కన్నుగుడ్లలో వధించవలెనని ఆక్రోశము తాండవించుచుండగా జూలు వెంట్రుకలు విదల్చుకొనుచు పర్వతములు బ్రద్దలైనట్లు భయంకరమైన ధ్వనితో సగము నరుడుగాను సగము సింహముగాను అనగా “నరసింహ రూపముతో” విరాడ్రూపముతోను భగవంతుడు వెలుపలికి వచ్చి హిరణ్యకశ్యపునితో పోరాడుతూ చివరకు సభాద్వారము యొక్క గడపమీద కూర్చోని అతనిని తన తొడలమీద చేర్చుకొని తన వాడి గోళ్ళతో అతని వక్షస్థలమును చీల్చి ఆ రుధిరమును పానము చేయుచుండగా ఆ మూర్తిని అక్కడున్న వారెవరు కూడ శాంతింపచేయలేకపోగా అప్పుడా బాలకుడైన ప్రహ్లాదుడు

మంచి ఆలోచనలు తరగని సంపదలు

స్తుతులతో శాంతపఱచెను. అప్పుడా ఉగ్రమూర్తియైన నరసింహుడు శాంతుడై ప్రహ్లాదునికి అనేక వరములిచ్చి అంతర్హితుడాయెను.

**25) గజేంద్రమోక్షము –** పూర్వకాలమున పాండ్యదేశమును పరిపాలించుచున్న ఇంద్రద్యుమ్నుడనే రాజు చందనపర్వతమందు భగవంతుని ఆరాధించుచు భక్తియందు నిమగ్నుడైయుండగా ఆ సమయములో కుంభసంభవుడైన అగస్త్యమహర్షి అతిథిగా వచ్చిన విషయమును రాజు గమనించికయుండ ముని మిక్కిలి క్రోధితుడై రాజును "జడమతియైన హస్తిరూపమును పొందుము" అని శపించగా రాజు ఆ శాపమునంగీకరించి క్షీరసాగరము యొక్క మధ్యలో నున్న త్రికూటపర్వతముపై గజేంద్రుడై మిగిలిన ఏనుగులతో విహరించుచుండగా దేవతల మహర్షి శాపమువలన "హూహూ" అను గంధర్వుడు మొసలిగా మారి అదే సాగరమందు వశించుచుండగా అప్పుడు ఆ గజేంద్రుడు దాహార్తియై ఆ సరస్సునందు నీరు త్రాగుటకు తనతోటి ఏనుగులతో దానిలో దిగగా అందులో నున్న మకరము ఏనుగు కాలుపట్టి బలముగా లాగగా గజేంద్రుడు మకరిబాధను భరించలేక ఆది మూలమైన స్వామీ! నన్ను రక్షింపుము" అని ప్రార్థించగా మహావిష్ణువు యొక్క చక్రము మకరమును ఖండించగా మకరమునకు ముక్తియు గజేంద్రునికి వైకుంఠమును దీనిని పఠించే వారికి ముక్తియు సర్వ దుఃఖములు తొలగుననటులో సందేహములేదు.

**27) అమృత మథనము (కూర్మావతారము) –** ఒకప్పుడు స్వర్గమునకు వచ్చిన దుర్వాస మహర్షికి దేవతాస్త్రీలు ఒక హారమును బహుకరించగా ఆ హారమును ఆయన దేవేంద్రునికేయగా ఇంద్రుడు నిర్లక్ష్యముగా దానిని తన వాహనమైన ఐరావతమనే ఏనుగు పై విసరివేయగా అది ఆ హారమును తన కాళ్ళక్రింద పడవేసి నలిపివేసెను. దీనిని చూచిన ఆ ఋషి క్రోధితుడై వృద్ధావస్థకు (బలహీనావస్థకు) లోనై సిరిసంపదరహితుడవు కమ్మని శపించగా అప్పుడు బ్రహ్మాదిదేవతలు విష్ణుమూర్తి కడకేగా ప్రార్థించగా ఆయన అసురులతో స్నేహము చేసుకొని క్షీరసాగరమును మథించి అమృతమును పొందిన సమస్తము లభ్ధియగునని చెప్పగా అప్పుడు దేవదానవులిరువురు మందర పర్వతమును కవ్వముగాను వాసుకియనే సర్పమును కవ్వపుత్రాడుగాను చేసుకొని చిలుకుచుండగా మందరము ఎక్కువ బరువుగా నుండుటచేత ఆ సముద్రములో మునిగిపోగా అప్పుడు భగవంతుడు కఠినమైన మూపుగల కూర్మరూపమును ధరించి ఆ పర్వతమును తనదిప్పపై నుంచుకొనెనట.

**మంచి పనులు వెంటనే చేయి, కాలం నీకోసం ఆగదు**

**28) మహాలక్ష్మీ స్వయంవరము –** ఈ విధముగా దేవాసురులు క్షీరసాగరమథనము చేయుచుండగా మహాభయంకరమగు కాలకూటమనే విషముబయల్వెడలగా జగద్రక్షార్థము ఆ విషమును ఈశ్వరుడు స్వీకరించెను. అటు తరువాత కామధేనువు, ఉచ్చైశ్రవమనే గుఱ్ఱము, ఐరావతమనే గజేంద్రము, కల్పతరువు అప్సరసలు మొదలగు వారు ఉద్భవించగా వాని నన్నింటిని దేవతలు స్వీకరించిరి. అటుపిమ్మట సర్వాంగ సుందరియగు మహాలక్ష్మీ ఆవిర్భవించగా మంగళదాయినియైన ఆమెకు దేవతలందరు సమస్తోపచారములుచేసి, సర్వాభరణములతోను వస్త్రములతోను ఆమెనలంకరించి చేతిలో నొక వరమాలనీయగా ఆమె శ్రీ మహావిష్ణువును వరించెను. అటు తరువాత తన విలాసములతో అందరిని మోహపఱచేటటువంటియు మదమత్తయైన వారుణీదేవి ఆవిర్భవించగా ఆమెను తమోగుణసంపన్నులైన అసురులు స్వీకరించిరి. తరువాత నూతన నీలమేఘమువలె మెరిసిపోతున్న విష్ణుమూర్తియే అమృతకలశమును చేబూని ధన్వంతరీ రూపమున ఆవిర్భవించెను.

**29) మోహినీ అవతారము –** అలా శ్రీ మహావిష్ణువు ధన్వంతరీ రూపమును దాల్చి, అమృత కలశముతో క్షీరసాగరము నుండి పైకి రాగా అసురులు ఆ కలశమును ఆయనచేతులో నుండి లాగుకొనగా దేవతలు నిస్సహాయులై చూచుచుండగా, ఆ మహావిష్ణువే జగన్మోహినిగా రూపుదాల్చి అసురుల మధ్యకు రాగా కామాతురులైన అసురులు ఆ కలశమును ఆమె చేతికిచ్చి పంచమనగా ఆ దివ్యమోహిని అసురులను మోసగించి 'దేవతలకే' పంచగా కృద్ధులైన అసురులు దేవతలతో పోరాడగా ఆ సమయములో నారదమహర్షి అచ్చటికి వచ్చి ఈ యుద్ధమును ఎలాగైనను మాన్పమని శ్రీహరిని ప్రార్థించగా ఆయన ఆ యుద్ధమును ఆగిపోవునట్లు చేసెను. ఈ వృత్తాంతమును పరమేశ్వరుడు విని ఆ దివ్య మోహన రూపమును చూచనెంచి భూతగణములు పార్వతీ దేవితో సహ అచ్చటికెతెంచి శ్రీ హరితో తన కోరికను తెలుపగా వెంటనే శ్రీ శంకరునకు ఎదుట ఒక దివ్య సుందరి కనపడగా ఆమెను వెంబడించి శివుడు పరుగెత్తి ఆమెను ఆ లింగనము చేసుకొనెనట. ఇది ఎంత విచిత్రమైన ఘట్టము.

**30) వామనావతారము –** ఈ విధముగా అమృతమును భాగించే విషయములో దేవాసురులకు మహాయుద్ధము సంభవించగా ఆ యుద్ధములో బలితో సహ రాక్షసులందరు మరణించగా అసురగురువైన శుక్రుని "మృత సంజీవని" మంత్రముతో వారందరు పునర్జీవితులు కాగా అప్పుడు దేవమాతయైన అతిథిదేవి ఆచరించిన పయోవ్రతమువలన కశ్యపపుత్రుడై శ్రావణ ద్వాదశినాడు అతిథి గర్భమునుండి ఆదినారాయణుడు వామనుడై అవతరించగా

**సమయాన్ని సఫలం చేసుకునే వారు వివేకవంతులు**

అతనికప్పటికప్పుడే ఉపనయనాది సంస్కారములు జరుగగా ఆ వామన రూపుడు ఛత్ర, దండ-కమండలములతో బ్రహ్మచారిగా బలిచక్రవర్తి నిర్వహించు యాగశాలకు వెళ్ళగా శ్రీహరిభక్తుడైన బలిచక్రవర్తి ఆ వామనుని రూపకాంతులకు భ్రమించి భక్తి పూర్వకముగా ఆ పాదములను కడిగి ఆపాదస్పర్శచేత పునీతమైన ఆ పరమపవిత్ర తీర్థజలమును తన శిరస్సుపై చల్లుకొని ప్రణమిల్లెను.

*(సశేషం)*

## ఆణిముత్యాలు

"సేవించుము, ప్రేమించుము, ధ్యానించుము, ఆత్మసాక్షాత్కారమును బడయుము" - ఈ నాలుగు భావపూరిత పదాలు మనం ఆనందమును అపేక్షించి అన్వేషించుటయందు మనలో ప్రతి ఒక్కరితో సన్నిహిత సంబంధమును కలిగియున్నవి. అనిత్యము, అసుఖం, దుఃఖాలయం, అశాశ్వతం అయినట్టి ఈ భూమిమీద మనం నివసిస్తున్నాము. జన్మ, మృత్యు, జరా, వ్యాధి, దుఃఖపూరితమైన ఈ నేలపై ఉంటూ, మనం ఆనందాన్ని అన్వేషిస్తున్నాము. ఐనను, నీవు ఈ నాలుగు పదాలను పట్టుకొని, వాటి అర్థాన్ని గూర్చి ఆలోచించి, నీ జీవితంలో ఆవిష్కరించుకొంటే, నీవు ఉన్నతోన్నత సంతోషాన్ని, ఉన్నతోన్నత పరమానందాన్ని, ఉన్నతోన్నత శాంతిని, తృప్తిని పొందుట యందు నీవు సంపూర్ణంగా విజయము నొందగలవు.

మనసుని అణచకు, మార్చుకో

**ధర్మ భారతి**

# శ్రావణ ధర్మాలు

**- ధర్మవీర**

శ్రావణాన్ని దాటుతున్నాం. భాద్రపదంలో ప్రవేశిస్తున్నాం. అయితే శ్రావణంలో నిర్వహించాల్సిన పవిత్ర ధర్మకర్మలన్నీ నిర్వహించామా ! ఓ సారి పర్యాలోచన చేద్దాం. ఈ సంవత్సరం నిర్వహించకపోతే వచ్చే సంవత్సరమన్నా నిర్వహిద్దాం.

**శ్రావణమాసం నోములు :** తపాలు - వ్రతాలకు ప్రారంభం. ఆషాఢ మాసంలోనే చాతుర్మాస దీక్షలు ప్రారంభమవుతాయి. ఈ మాసంలో మంగళ గౌరీ వ్రతంతో నోములు మొదలవుతాయి. ఆదిశక్తి మంగళ గౌరిని మంగళం కొరకే పూజిస్తారు. ఈ నెలలో వచ్చే మొదటి మంగళ వారమే ప్రారంభిస్తారు. ఆ తర్వాత చెప్పుకోదగ్గవి శ్రావణ శుక్రవారాలు. ప్రధానంగా రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేస్తారు. అష్టోత్తరాలు సహస్రోత్తరాలు కుంకుమ పూజలు జరుగుతాయి. ప్రధానంగా స్త్రీలే పాల్గొంటారు. పాల్గొన్న ముత్తయిదువులకు తమల పాకులు, పళ్లు, పసుపు, కుంకుమ ఉపాయనాలుగా ఇస్తారు. ఈ వ్రతం సామూహికంగా నిర్వహిస్తారు. ఒక్కరు చేసినా పది మందిని పిలచుకొంటారు. సామూహిక వ్రత నిర్వహణ కారణంగా ఎన్నో మంచి ఫలితాలు వస్తాయి. మేమందరం ఒకే ధర్మానికి చెందిన వారమనే అభిప్రాయం బలపడుతుంది.

శ్రావణ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధనాలు చేస్తారు. రక్షలు వీరు వారనక ఎవరైనా కట్టవచ్చు. గుడిలో పురోహితులు, భక్తులందరికీ కట్టవచ్చు. కాని అక్కా చెల్లెండ్రు అన్నాదమ్ములకే రక్షలు కట్టడం ఆచారంగా స్థిరపడింది. దీనికి కొన్ని కథలు కూడా పుట్టుకొని వచ్చినై. పౌరాణిక చరిత్ర, సాంఘిక సంఘటనలెన్నో ఈ కథలుగా రూపుదిద్దుకొన్నాయి. మురికివాడల్లో ఉన్న వారికి, శారీరకంగా బలహీనంగా ఉన్న వారికి జ్ఞానపరంగా వెనుకబడ్డ వారికి కూడా రక్షలు కట్టినవారిని ఉత్సాహపరిచాలి.

ఈ మాసంలోనే వచ్చేది శ్రీకృష్ణాష్టమి. అష్టమినాడు పుట్టడం వల్ల శ్రీకృష్ణునికి కష్టాలు వచ్చినాయని, అందరికీ అట్లే కష్టాలు వస్తాయని కొందరి విశ్వాసం. ఈ నమ్మకం సరియైనంది

**విజయాన్ని ధనంతో కొనలేము - నిరంతర కృషితో సాధించగలము**

కాదు. శ్రీకృష్ణుని చుట్టుముట్టిన కష్టాలేమీ లేవు అన్నీ మాయలే. కర్మపథంలో నడిచే జ్ఞానికి అష్టకష్టాలు కూడా అష్టయిశ్వర్యాలనందిస్తాయి.

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పిల్లలకు కృష్ణుని వేషాలు వేయాలి. ఆటలాడించాలి. పాటలు పాడించాలి. బాల బాలికల నొక దగ్గర కలిపి బాలగోకులం నిర్వహించాలి.

ఈ మాస ప్రారంభంలోనే వచ్చే నాగులచవితి, నాగులపంచమి వ్రత నిర్వహణ ద్వారా విషజీవులను కూడా ప్రేమించే సద్గుణం హిందూ ధర్మంలో ప్రచారానికి వచ్చింది. విశాలగుణాలు కూడా ఇందువల్లనే అలవడ్డాయి.

అయితే విశాలగుణాలు ఉండాలి ; శక్తినీ ఉపాసించాలి. జ్ఞాన ధర్మాల ప్రచారం జరగాలి. ధర్మరక్షణా జరగాలి. అందుకు శ్రావణ ధర్మాలనన్నిటినీ పాటించాలి.

✶

## శ్లోకాలు

శ్లో।। ఓం పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయం
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యేమహాభారతమ్ ।।

శ్లో।। అద్వైతామృతవర్షిణీం భగవతీమ్ అష్టాదశాధ్యాయినీమ్ ।
అంబ త్వామనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్ ।।

శ్లో।। నమోఽస్తుతే వ్యాస విశాలబద్ధే పుల్లారవిందాయతపత్రనేత్ర ।
యేన త్వయా భారతతైలపూర్ణః ప్రజ్వాలితో జ్ఞానమయః ప్రదీపః ।।

శ్లో।। ప్రసన్నపారిజాతోయ తోత్రవేతత్రైకపాణయే ।
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృతదుహే నమః ।।

శ్లో।। వసుదేవసుతం దేవం కంసచాణూరమర్దనమ్ ।
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ ।।

మధుర స్వభావులే మహానుభావులు

**కవితా భారతి**

# గురు దర్శనమ్

(శ్రీమతి దీపకుమారి జైస్వాల్ గారి హిందీ కవితకు తెలుగు అనువాదం)

**అనువాదం : శ్రీవత్స**

గురువు లేనిదే సంసార నావ ఆ దరి చేరదు,
గురువు లేనిదే జ్ఞాన ప్రాప్తి కలుగదు !
సంసార సాగరంలోని తుఫానులన్నీ గురువుకు పరిచయం,
గురువు అనుగ్రహంతో భవసాగర తీరాన్ని చేరగలం !
ఏ రోజు మనం గురువును ఎన్నుకుంటామో,
ఆ రోజు నుండే మనం జీవించడం నేర్చుకుంటాం !
ధరణి మాత గర్భంలో బీజం మొలకెత్తుతుంది,
గురువు సాన్నిధ్యంలోనే మరో జన్మ లభిస్తుంది !
కర్మేంద్రియాలు, మస్తిష్కం తమ కర్మలు నెరవేర్చాలి,
హృదయం మాత్రం గురు జ్ఞాపకాల్లో లీనం కావాలి !
బురద నీటిలో కమలం వికసించినట్లుగా,
మన సంసార సాగరంలో జ్ఞానపుష్పం పరిమళించాలి !
గురువు పట్ల శ్రద్ధతో సంసార నావను నడపేవాడు,
ఎప్పుడూ పదభ్రష్టుడు కాలేడు,
ఈశ్వరుణ్ణి అన్వేషిస్తాడు, అంతటా "అతణ్ణే" దర్శిస్తాడు !
గురువు సాక్షాత్తు ఈశ్వర స్వరూపుడే,
అమరత్వం, ఆనందం, మోక్షం, ప్రేమ,
ఇవన్నీ ఈశ్వరునికీ, గురువుకు పర్యాయపదాలే !
అగ్గి పుల్లతో మట్టి దివ్వె వెలుగుతుంది,
నలుదిక్కుల తన కాంతిని ప్రసరిస్తుంది,
గురువు ఆత్మ జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు
అంతటా వెలుగును నింపుతాడు
అజ్ఞానమనే అంధకారం, జ్ఞానమనే కాంతిని ఎదురుకోలేదు ✶

**మంచితనాన్ని మించిన సంపద లేదు**

# SIVANANDA - THE IDEAL MODERN SAINT

*(8th September - Swami Sivananda Jayanti)*

Swami Chidananda

The lives of great men are as so many lights, removing the darkness that besets the highway of human progress. Their lofty actions are sources of perennial inspiration not only to people of their own immediate times, but for human beings in times to come as well. Their lives and actions serve to vivify the present and to supply perennial vitality to the future. Everything about them is so invested with unique power that during their lifetime, as well as for long many years after their time, their every word, act and example continues to exert a powerful influence over the lives of men and to carry a persistent message to all humanity.

We are in the modern age. In spite of its admirable achievements in the field of physical sciences, modernism has one dangerous feature which we have to fully realise, if humanity is to be safe in time to come. It is the negative aspect wherein is expressed the vicious tendency of negating and subverting all those ideals which governed our life in the great past. Instead of being progressive and constructive, modernism has unfortunately become progressive and destructive. Precious past ideals are neglected, ancient truths are denied and all sense of lasting values is destroyed. In the place of these vanished ideals and principles, no life-giving and satisfying substitute is evolved; but only a desolation and void is left. This has been the terrible danger of purely materialistic modernism. Then, is there no escape from this dire threat?

"Fear not," for the remedy is here. Swami Sivananda's life is a fiery challenge and a powerful counter-blast to this menace. Through his personal life and through his powerful spiritual mission, ancient ideals and values have been reasserted in all their glory. He has shattered illusions, attacked atheism, ousted scepticism and resurrected languish-

**He is the hero who has got dispassion and discrimination**

ing faith. The mischievous misconception that spiritual life is a dreamy isolation and that renunciation and sannyasa mean a quiescent uselessness, Swami Sivananda has exploded for good by his phenomenal dynamism and practical way of life.

Swami Sivananda took a very realistic view of the needs of the modern man and the modern times. He knew that though Truth is one and is eternal and unchanging, yet it needs to be presented and interpreted to mankind in ways suitable to their present nature and grasping capacity. Thus he brought fresh light upon the subject by way o strikingly matter-of-fact and common-sense interpretation for easy assimilation by the common man of the present day. He never neglected any aspect of the individual-physical, mental, ethical or spiritual. Though he emphasised upon the spiritual aspects of all things and in all matters, yet Swami Sivananda presented, in a reorientated manner, the precious techniques and processes of Yoga and Vedanta to meet the needs of all the above aspects of man.

Swami Sivananda was a saint of universal tolerance; he brought the message of love, service, goodness, faith, prayer, peace, brotherhood and spiritual life to the modern man at the very doors of his home through a variety of the most modern means and methods. His concept of Hinduism was something very lofty. He sought to awaken the spiritual spark lying latent in all human beings, irrespective of their faith, religion, belief, caste, creed, race or nationality. He revered all saints. To him they are one. He worshipped equally Krishna, Rama, Christ, Buddha, Guru Nanak, Mohammed, without the least pretence or ostentation, for he felt that they all preached the same message, i.e. the message of goodness, purity, compassion, faith, devotion and prayer. His religion is the religion of all religions.

His religion is the quintessence of the inner teachings of all the scriptures and all saints and sages. "Be good. Do good. Be kind. Be

**Hold the highest goal before your mind always**

pure. Be compassionate. See no evil. Hear no evil. Speak no evil. Think no evil. Adapt. Adjust. Accommodate. Bear insult. Bear injury. Serve. Love. Give. Purify. Meditate. Realise. Thou art not this body and mind. Thou art the imperishable Divine Spirit. Renounce egoism and desires. Live in God every moment of your life. Attain perfection and become free." This is the heart of Swami Sivananda's message.

For people who are able to personally visit the Ashram and stay for some time for direct guidance under experienced teachers, Swami Sivananda has founded the Yoga-Vedanta Forest Academy. This Yoga-Vedanta Forest Academy situated in the silent Himalayan forests imparts to the eager student and seeker fundamental knowledge of his inner nature. It trains him along the practical path of inward spiritual enfoldment and self-culture. It teaches the science of the Self, following which man is led, step by step, to the ultimate goal of Divine Perfection. To control the senses, to master the mind, to conquer all the passions and cravings of the lower self and to raise one's consciousness from the human to the divine is the technique taught to the students of the unique Academy whose sole laboratory is nothing short of the human personality itself. The method of instruction here is a distinctive feature of the Academy. It is informal and individual. A considerable part of it is by personal example—by the sage-founder himself then, and now by the senior monks who make up the faculty. Also, in great measure the training is practical. It is to be remembered that the ultimate aim of the seeker-students here is more in the nature of a becoming and being rather than a learning and a knowing. Thus in large measure the student novitiates have to live the truths of Vedanta and Yoga. They are guided and encouraged to live a life pervaded by the spirit of true religion and spirituality. The seeker must practise Yoga and Vedanta; for it is the practice of Yoga that ultimately makes knowledge to flower into living experience; and this is the clear declaration and emphatic teaching of the great sages and saints and illumined men of wisdom; this is the ultimate aim before the Yoga-Vedanta Forest Academy.

**Treat all your actions as divine worship of the all-pervading Lord**

To bring about the recognition and an acceptance of the spiritual purpose of man's life to reinstate the moral law and a consciousness of moral values in all spheres of human activity, to guide modern men and women of both hemispheres through a life of practical idealism towards a harmonious and integral unfoldment and to admonish and exhort and urge them to live in willing conformity with universal ethical standards—such is the noble task carried out by the Academy.

Swami Sivananda was a unique phenomenon in many ways. Stepping into the field of spiritual life at what is undeniably a turning point in the history of early 20th century, namely, the period immediately after the conclusion of the First World War and the tremendous boom that followed it, Swami Sivananda saw before him a world suddenly released from strife and tension plunge into an unrestrained round of "eat, drink and be merry". The intoxication of prosperity and the glitter of gold and silver made people everywhere to shelve higher idealism and immerse themselves in the pursuit of material acquisition and a life of sense-satisfaction.

Filled with the strange inward power of the Divine as a result of his spiritual Illumination attained through a decade of intense penance and meditation, Swami Sivananda rose to the role of an awakener and a leader at the juncture when the inevitable reaction of this sudden boom came with the equally sudden Wall Street crash and its aftermath. It left the whole word bewildered. And in the years that have followed, the world has never had a chance to recover from its bewilderment and find it moorings. For, there followed the disastrous Second World War on a global scale, that has given place to the even more torturesome and nightmarish cold war, which is now stifling all people in its ruthless grip. During all these years this one man more than anyone else had sustained the spirit of humanity with his heartening and rousing message of strong positivism, intense spiritual optimism hope and active endeav-

To control the mind and senses is your foremost duty

our to spiritual attainment. Though he lived a simple life in his quiet Ashram retreat, nestling on the slope of the Himalayan foothills, he had entered into the life-stream of humanity the world over. The force of his teachings, the inspiration of his idealistic life and the magnetic influence of his powerfi personality had come to be felt as a living transforming presence in the lives of men and women of this 20th century. His presence was felt as saving grace and a redeeming power in their frustrated lives, racked by the uncertainties and insecurity of this precariou post-atom period. The people of today's world, people in all walks of life, high and low find in Swami Sivananda a humam philosopher, a man though uncommon, yet possessed with a fund of common-sense sympathy and deep understanding of not only their inward spiritual problems and intricate mental conflicts, but also of their simple practical daily difficulties as well as the intimate personal problems of their everyda of life. Being guided by him, in private as well a public affairs, men of eminence, leaders and administrators and persons holding high positions and carrying heavy responsibilities acquired a new vision and learnt a simple technique of harmonising the claims of the world of matter in which they live, with the eternal inner call of their essential higher spiritual nature, the unfoldment and perfection of which is the great task man is here to achieve. By coming into contact with this spiritual luminary, even hard matter-of-fact men of action have had light thrown upon the affairs of their lives and the secret revealed to them of adhering to the path of virtue and righteousness even in the midst of the chaotic unethical activities of life in this present age. When truthfulness, selflessness, honesty, purity, moral rectitude seem to be fast vanishing from human society, the gentle and persuasive, but insistent and persistent message of this towering man of wisdom has replanted them in the life of man through his simple, universal concept of Divine Life.

**Even a little practice of Sadhana paves the way for success**

Swami Sivananda's entire philosophy and outlook was based upon his direct spiritual realisation and the resultant deep, unshakable belief in the Supreme Almighty that governs and guides man's life here, This Supreme Presence was to him the most tremendous fact of life. A vibrant, living faith in the Divine Presence pervaded all his life and entered into each and every thought and action therein. His contact with IT was vital and perennial and was unhampered by his perception of and his participation in the normal affairs of men and things of this outside world of matter. This was because, to him, the whole world itself stood transfigured as a grand manifestation, a glorious and visible expression of the Divine Substance, into which he had perfectly entered and with which he had perfectly integrated his own being. No wonder then that the Light and the Wisdom that flowed forth from him had the power and the illumining quality of the Divine Source with which he ever lived in unbroken inner union. Thus, when he spoke to you, his words entered into you and you found your spirit quickened. Insurmountable obstacles became simple to surmount, what was difficult became easy. Fears and misgivings vanished. Doubts that had arisen sank and disappeared in a sea of faith, and weakness that was felt in the heart a moment ago got replaced by an upsurge of inner strength. You felt both lightened and enlightened. Such was this strange and yet simple Swami Sivananda, a friend and helper to millions, their sympathetic consoler and sage counselor, who is enshrined in the hearts of equally as many as their mentor in their lives in matters moral and as their spiritual Guide and Master.✶

A Karma Yogi should have an amiable, loving, sociable nature. He should be able to move and mix with everybody without distinction of caste, creed or colour. He should have perfect adaptability, mercy and cosmic love. He should be sympathetic and tolerant. He should be able to adjust himself to the habits and ways of others. He should have an all-embracing and all-inclusive heart.

- Swami Sivananda

**You should have a melting heart and your should share . . .**

# SELF ENQUIRY

(Contd... from last month)

- Smt. Vanasri

***Drikevanatudrishyate*.**

Alone is the seer, and is never seen.

Being self- luminous It illumines everything else without any other aid.

The witness never becomes an object. We are so tied up with the mind that it is very difficult to see mind as an object. When a person says he is hungry, it is a subjective report of objective internal experience.

The seer cannot see himself, nor can the seen see itself.

One and the samething cannot become both seer and the seen.

The seer is aware, and the seen relative to it is inert.

***Svayamvibhatiathaanyani*.**

It shines by itself and then others.

***Tasyabhaasasarvamidamvibhaati***

That shining everything else shines in this world, by its light everything lit up in the universe.

***Tvamevebhanthamanubhaatisarvam***

You are that Consciousness shining and radiated. With that Consciousness our mind shines, our mind shining, sense organs lit up. Sense organs light up, everything in the world illumined and experienced. Every day we pray God as;

***Jyothirahjyothihujalaradikandara***

The light of lights shines in the cave. Cave of the heart is *buddhiguha*, the cave of intellect. *DrikDrishya* speak about that Consciousness, the *sakshi,* the witness of the mind is your real nature. It is called the *SidhaSakshi*. The mind becomes *drishya* or seen and the *drik* or experiencer of this mind is *Sakshi,* the witness. The conditions of the mind are illumined by that one witness. The interesting point here is that all through our life we think that we are mind and body. We identify our-self with mind, and we think that mind is our personality. The word personality has come from the Greek word "personae" means mask.

**. . . what you have with others**

Masks are the covers which the actors put on the stages while playing their rolls. But *Vedanta* concludes that as we are not mind and we are something else i.e the pure Conscious witness shining upon and enabling the person to exist and function. It is a tremendous feeling and freedom that I exist even when my mind is not thinking. I am same all throughout. The mind changes, the body is mortal. The conclusion of *Vedanta*is, that shines everything else shines.

**Budheshasakshinikileshujantuh**

*Yovettisakalamna cha yaschavetta*.

The witness of the *buddhi* of all sentient beings is Conscious witness which is common in all beings, which illumines everything in the universe of which there is no knower. As we think again and again and when we identify ourselves with this unchanging witness Consciousness we begin to see the world, body and mind are the things that arise and disappear as waves in the ocean of Consciousness that is what actually we are.

Human soul being in fact a part and parcel of the infinite existence, is in its essential nature identical with It. Being set a whirling in this cycle of world process veiled from the knowledge of its essential divinity and its Consciousness severely limited by the encasing sheaths of matter, the *jeeva* ever seeks to put an end to this separation and limitation. So there is always an unknown haunt for something that gives them everlasting peace. It is an internal urge of every human soul. *Vedanta* says it is spiritual hunger, means spiritual thirst for *darshan* of God/divinity. The dissatisfaction of life show that everyone unconsciously, does suffer from this spiritual hunger and it is not appeased until the spirit witness is realized.

The following supporting verse is taken from Mu.Up.

***Bhidyatehridayagrandhih, chhindyantesarvasamsayaah***

**Ksheeyante cha asyakarmaani, tasmindristeparaavare**

The knots of the heart are cut, all doubts are resolved, and his all karmas are exhausted when the vision of Him who is high and low takes place.

**If you wish to attain Atma-Jnana, destroy selfishness first**

**AngustamatrahPurushontharaatman**

Believe in the Supreme power of God. That Supreme power will guide you, strengthen you, and comfort you. You will be peaceful in the midst of trails, adversities, defeats, and tempestuous life. God is the unseen teacher who through adversities, defeats, and tempestuous life. God is the unseen teacher who through his sons, through nature herself teaches men the secret and source of the attainment of eternal bliss.

The Lord is within, seated in our heart. Whatever we see, hear, taste and touch is God. Therefore hate not any body, cheat not anybody, harm not anybody. Love all, be one with all. Sure that we will get eternal bliss, immortality and joy.

*Kathopanishad* gives this knowledge through a story, in which a sage Vajasravasa also called by name Gouthama had a young son Nachiketha by name. Vajasravasa was a religious minded person, who strictly follows the injunctions of the scriptures in leading his life. Once he performed *Visvajit* sacrifice with the desire of enjoying the pleasures of heaven after death. One of the rules of this sacrifice is that the sacrifice should give all possessions as giffts to the deserving persons. He, not being very rich, gave few old and feeble cows to the priests. In the words of *Upanishads* these cows were "that have drank water, eaten grass and whose milk has been milked for the last time and which have lost all the organs" means that these cows no more eat and drink and are very weak.

The young, simple, and sophisticated but sensitive boy nachiketa felt that his father's actions in giving such useless cows as gifts was against Vedic injunctions and told his father "O revered father, you have to give everything of yours as gifts. I am yours. To whom do you proposed to give as gift? No father will have such idea of giving his son as gift to others for the sake of his happy life here and hereafter. The father

**Fath brings God closer and reason puts Him for away**

left a deaf ear to his son's question. Son repeated the question for three times then his father could no more control his revetment, and said "to death I give you". The boy, who wished to see that his father's words were not falsified, went to the abode of death, Lord Yama. Yama was absent, so the boy has to wait outside the gate for three days and nights without food and water. On the fourth day when Yama returned heard of this. Yama, the Lord of death who is called Dharma-Raja, the king of righteousness felt bad and immediately went out, welcomed the boy and honored him and enquired about his visit and also told him as a recompense for three days of his suffering he would grant him 3 boons. When his first two boons were granted the third boon asked by Nachiketa was what happens to the soul after death. Does it exist or not? He had a doubt that for some say it exists and some say It does not. The boy asked consequent to the death of a person, what is that knowledge which leads to the greatest good.

The *Svetasvetara Upanishad* referring to this "*AngustamathrahPurushah*", the *jiva*, the individual soul is the manifestation of the Supreme Soul, being subtle than subtlest, like the sharp goad, extremely pure and effulgent like the Sun, he himself has assumed the form of *jiva* of the size of one's thumb, and resides in the lotus of the heart, which is almost the size of the thumb. He appears as associated with the ego and the mind, the intellect and heart. He is subtle as hair point divided into ten thousand parts and yet He is Infinite and He is to be meditated upon and realized. The reader would encounter with difficulty in understanding the Infinite as located in finite heart, the fleshy organ of the size of the thumb. The heart is to be understood as the spiritual center which is everywhere. It is not limited by anything like the circumference limiting the circle with the center everywhere and the circumference nowhere. Because It (the *Atman-Brahman*), while existing inside the heart, is also all pervasive. It can be understood as the space within

the pot and the space outside the pot. Though seemingly the pot space is limited and outside space is limitless, really speaking they are not two different entities but one only. How is it possible? Because the wall of the pot do not separate the two spaces, the wall also contains spaces and as such, there is only one Infinite space exists in spite of division, as space outside and space within the pot. As *Taittiriya Upanishad* says "*yatovachanivartanteaprapyamanasasaha*", the *Brahman* is beyond the scope of the mind, beyond all concepts and all words. It cannot be thought of by the mind and expressed by speech. At the same time a pure mind, like that of Nachiketha can attain It, can realize It as his own *Atman*, residing in the lotus of the heart and pervading the whole body from the crown of the head to the tip of the toes. One can also understand here that death refers to the death of whole phenomena itself not merely the fall of the individual body. Death can have its existence as long as the phenomena last. The realization of the Truth, brought about by the knowledge that the phenomenal world has no existence apart from the *Brahman.* As Sri AdiSankara says "*Brahma Satyam, Jagathmidhya, jivobrahmaivanaparah".* Brahman alone is Truth Universe as *mithya* an appearance super imposed on the reality which is *Brahman* and the individual *jiva* is not anything other to Him. The purpose of life and death is not for itself, but it is a means to an end. The ultimate destination of the process of life, as also of death, is the self-recognition. Birth and death are nothing but process of experience and training in this institution of universe. So by repeated births and death, one has to gain experience and move towards what is real, by turning away gradually from what is an appearance to the Ultimate.

End

✶

**Bear insults, injuries and trials. You will get inner strength**

దేశభక్తి భారతి

# నీ సంఘం... నీ ధర్మం... నీ దేశం

- డా॥ సినారె

ప॥ నీ సంఘం... నీ ధర్మం... నీ దేశం... నువ్వు మరవద్దు...
జాతిని నడిపి... నీతిని నిలిపిన... మహనీయులనే మరవద్దు...

చ॥ 1) సత్యం కోసం... సతిని అమ్మినదెవరు... హరిశ్చంద్రుడు
తండ్రిమాటకై... కానలగేగినదెవరు... శ్రీరామచంద్రుడు
అన్నసేవకై... అంకితమైనది... ఎవరన్నా... లక్ష్మన్నా
పతియె ధర్మమని... తరించిపోయిన దెవరన్నా... సీతమ్మా
ఆ పుణ్యమూర్తులు చూపిన మార్గం... అనుసరించుట
నీ ధర్మం... అనుసరించుట నీ ధర్మం... ॥నీ సంఘం॥

చ॥ 2) చాపకూడుతో సమతనేర్పెను... ఆనాటి పలనాటి బ్రహ్మన్న
మేడిపండులా మెరిసే సంఘం... గుట్టు విప్పెను వేమన్న
వితంతువుల విధిరాతలు మార్చి... బ్రతుకులు పండించ కందుకూరి
తెలుగు భారతిని వెలుగు భారతిగ... తీర్చిదిద్దెను గురజాడ
ఆ సంస్కర్తల ఆశయ సంఘం... నీవు నిలిపిన ఈ సంఘం
నీవు నిలిచిన నీ సంఘం... ॥నీ సంఘం॥

చ॥ 3) స్వతంత్ర భారత రథసారథియై సమరాన దూకె నేతాజీ
సత్యాగ్రహమే సాధనమ్ముగా... స్వరాజ్యమే తెచ్చె బాపూజీ
గుండెకెదురుగా గుండె నిలిపెను... ఆంధ్రకేసరి టంగుటూరి
తెలుగువారికో రాష్ట్రం కోరి... ఆహూతి అయెను అమరజీవి
ఆదేశ భక్తులు వెలసినదేశం... నీవు పుట్టిన భారతదేశం...
నీవు ప నీప సంఘం... ॥నీ సంఘం॥

సేవించకు మద్యం - జీవితాన్ని చేయునది ఛిద్రం

ప్రకటన భారతి

# దివ్యాంగులకు
# కృత్రిమ అవయవాల పంపిణి

శివానందాశ్రమంలో, ఆశ్రమం తరఫున, శ్రీవత్స నృసింహ పాలపర్తి మోరంపూడి ఫౌండేషన్, సేవాభారతి సంయుక్త సహకారంతో పద్మారావునగర్, శివానంద ఆశ్రమంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణి జరుగనున్నది.

బాలల నుండి వృద్ధులనక అవయవాలు కోల్పోయిన వారి జీవితం సజావుగా జరగడానికి పై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బెంగుళూరు రోటరి క్లబ్ ద్వారా ఉచితముగా ఇవ్వబడిన కృత్రిమ చేతులు (ఎన్.ఎన్-4 ప్రోస్థేటిక్ హాండ్స్, యుఎస్ఎ) పంపిణీ చేస్తారు.

సంప్రదించవలసిన నం.

**పి. రమేశ్, 9652124066**

**ప్రతి నెల బుధవారం రోజు ఉచిత సంస్కృత క్లాసులు సా॥ 6 గం॥ల నుండి 8.00 గం॥ల వరకు జరుగుచున్నవి.**

ఎక్కువ కోరికలే సమస్యలకు మూలం

వార్తా భారతి

# శ్రీ శివానంద ఆశ్రమ వార్తలు

## ● ఆశ్రమంలో శ్రీ లలితా సహస్ర నామ పారాయణం

ఆగష్టు 12వ తేదీన ఆశ్రమంలో 108 పర్యాయాలు శ్రీ లలితా సహస్ర నామ పారాయణం జరిగింది. శ్రీ నరసింహమూర్తిగారి ఆధ్వర్యంలో జరిగిన ఈ పారాయణం, శ్రీ కంచికామ కోటి పీఠం వారు లోకకల్యాణార్థం నిర్వహించే కార్యక్రమంలో అంతర్భాగంగా జరిగింది. దాదాపు వంద మంది పై వరకు మహిళలు పాల్గొనార్ను. ఈ కార్యక్రమానంతరం ప్రసాద వితరణ చేశారు.

## ● స్వామి శివానంద ఆరాధన

ఆగష్టు 14వ తేదీన ఆశ్రమంలో స్వామి శివానంద ఆరాధన జరిగింది. ఈ సందర్భంగా భజన, అన్నదానం కార్యక్రమం జరిగింది.

## ● అమ్మవారికి శాకంబరి అలంకారం

ఆగష్టు 17వ తేదీన ఆశ్రమంలో లలితా అమ్మవారికి శాకంబరి అలంకారం ఆశ్రమం నిర్వహించింది. శ్రీ సుదర్శన్‌రెడ్డి శ్రీమతి హైమవతి దంపతుల సౌజన్యంతో అలంకారం జరిగింది. 12, 18 రెండు తేదీలలో వందలాది మంది పాల్గొన్నారు. ఈ రెండు రోజులు లక్ష లక్ష పర్యాయాలు పారాయణం జరిగింది. రెండు రోజులు మహా ప్రసాదవితరణ జరిగింది.

● శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని యోగ బాలాజీ మందిరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి కల్యాణం జరుగును.

● ప్రతి నెల మూడవ శనివారం రోజు భగవద్గీత (700 శ్లోకాలు) పారాయణం జరుగును.

**నీ తప్పులను, నీ తెలివితక్కువ తనాన్ని నీ ముందు**
**నిదానంగా నివేదించువాడే నీ నిజమైన స్నేహితుడు**

**అసాధ్యాన్ని సుసాధ్యం చేయుటయే ఉత్తమ లక్షణం**

వార్తా భారతి

# వ్యాస పూర్ణిమ మహోత్సవము

**స్వామి శివానంద లైబ్రరి, కాచిగూడ, హైదరాబాద్**

స్వామి శివానంద లైబ్రరి, కాచిగూడ, మరియు మానవ అభ్యుదయ అధ్యయన సంస్థ (MAAS) – సహజ ఆనందయోగ (SAY), హైదరాబాద్ సంయుక్తంగా 27-07-2018 నాడు నిర్వహించిన వ్యాస పూర్ణిమ కార్యక్రమం ఉదయం 10 గం॥ నుండి సా॥ 7-00 వరకు ఎంతో వేడుకగ జరిగింది. మొదటగ, శ్రీ వ్యాస మహర్షికి, గురు మహారాజ్ స్వామి శివానంద సరస్వతికి షోడశోపచార పూజా విధానంలో గురు పూజ జరిగినది. శ్రీ బి. గంగాధర్, లైబ్రరి కార్యదర్శి, అతిథులను వేదికపైకి ఆహ్వానించి స్వాగతం పలికారు. మొదటి సభకు శ్రీ ఆర్.వి.జి. కృష్ణమూర్తి గారు అధ్యక్షత వహించారు.

శ్రీ తిప్పరాజు కొండల్‌రావు గారు దివ్యజీవన సంఘ ఆవిర్భావం, ఉద్దేశ్యాలను వివరించగ, ఆచార్య రమేశ్ గురూజి 'మానవ అభ్యుదయ అధ్యయన సంస్థ వార్షికోత్సవ విశేషాలను తెలిపారు.

శ్రీ కొండల్‌రావు గారు మాట్లాడుతూ, స్వామి శివానంద మహారాజ్ అందరితో ప్రేమతో వ్యవహరించమని, ప్రేమతో సేవించమని, ప్రేమతో దానము చేయమని, ప్రతిరోజు నిర్ణీత సమయంలో ధ్యానం చేయమని, తద్వారా ఈ జన్మలోనే మోక్షం లభించటం ఖాయమని చెప్పారని అన్నారు. సక్రమ మార్గంలో సాధన చేయుటకు శారీరక, మానసిక ఆరోగ్యం ముఖ్యమని, దీనికొరకు యోగ మార్గం అవలంబించమని తన శిష్యులకు, భక్తులకు స్వామి సలహాలిచ్చేవారని వివరించారు.

మొదటి సభలో తొలుత ఆచార్య బి. జయరాములు గారు 'మానవ వికాసానికి స్వామి శివానందుల మార్గదర్శనాలు' అనే అంశంపై ఉపన్యసించారు. గురుదేవ్ బోధించినట్లుగ సౌశీల్యంవల్లనే వ్యక్తికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని, సత్యసంధతను అందరూ అలవరచుకోవాలని, సత్యం వల్లనే మనిషికి లక్ష్మి, యశస్సు, యజ్ఞము, దానగుణము అబ్బుతాయని చెప్పారు. సకల కార్యాలు సిద్ధించటానికి, విజయం చేకూరటానికి మానవునికి సహనం ఎంతో అవసరమన్నారు. సత్సంగ్ ద్వారానే జీవన్ముక్తి లభిస్తుందని చెప్తూ, ఆదిశంకరుల సూక్తిని గుర్తు చేశారు. ప్రతి జీవి మానవునికి సందేశాన్ని ఇస్తున్నదని దత్తాత్రేయులవారు

సహనం సముద్రం కన్నా పెద్దది

ప్రకృతిలోని 24 మంది గురువుల ద్వారా సదుపదేశాన్ని పొందారని గుర్తుచేశారు. సత్సంగ్ వల్ల సత్ సంస్కారం ఏర్పడుతుందని చెప్తూ, ఒక ముని వద్ద నున్న పక్షికి, ఒక వేట గాని వద్ద పెరిగిన పక్షికి అబ్బే సంస్కారాలలో ఉండే భేదాన్ని సోదాహరణంగ వివరించారు.

తదుపరి ఆచార్య పి. హనుమంతరావు గారు తమ ఉపన్యాసాన్ని ప్రముఖ తమిళ కవి, 'తిరువళ్ళువర్' రచించిన 'తిరుక్కురళ్' ఆధారంగా కొనసాగించారు. తమిళ వేదంగా ప్రస్తుతింపబడే ఆ గ్రంథం 2,000 సం॥ క్రితమే వెలువడిందని, దరిదాపు 85 భాషలలోకి అనువదింపబడిందని, దానిలో మొత్తం 1,330 శ్లోకాలు ఉండగ, 'ధర్మం' పై 380, 'అర్థం' పై 700 మరియు 'కామము' పై 250 శ్లోకాలున్నాయని అన్నారు. మానవ ప్రగతికి ధర్మార్థ కామమోక్షాలు అవసరమని, ధర్మబద్ధంగ సంపాదించవచ్చని, ధర్మ బద్ధమైన కామకోరికలను తీర్చుకోవచ్చని, ఈ విధంగా మానవులు మోక్ష సాధన చేయవచ్చని వారు వివరించారు. 'తిరుక్కురళ్' ని ప్రముఖ కవి, శ్రీ అరుద్ర తెనిగించారని, మరల ఈ మధ్య కాలంలో శ్రీ యల్లా ప్రగడ ప్రభాకరరావు గారు మాత్రా ఛందస్సులో ద్విపదలుగా అనుసృజన చేశారని చెప్పారు. దీనిలోని ప్రబోధాలన్ని సమ్మిళితమైన సత్యాలేనని, భారతీయులందరికీ అవసరమైనవేనని చెప్తూ, ప్రస్తుత సమాజం మానవ ధర్మాన్ని తెలుసుకోవటం, ఆలోచించటం, ఆచరించటంవల్ల మాత్రమే ప్రపంచంలో సుఖశాంతులు వెల్లివిరియగలవని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మరింత వివరిస్తూ, ప్రజాపతి బ్రహ్మ దేవతలకు 'దమ్యత'ను అలవరుచుకోవాలని, మానవులకు 'దానగుణము' నభ్యసించాలని, రాక్షసులకు 'దయ' గుణము కల్గి ఉండాలని హిత బోధ చేసినట్లు, బృహదారణ్యకోపనిషత్‌లో గలదని సూచించారు. **'జంతూనాం నర జన్మ దుర్లభం'** అన్న ఆదిశంకరుల సూక్తిని గుర్తు చేస్తూ అటువంటి నర జన్మ పొందినందులకు, ప్రతి మనిషి దుర్లభములైన మనుష్యత్వం, ముముక్షత్వం, మహాపురుష సంశ్లేషం సాధించాలని నొక్కి చెప్పారు. సభాధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి గారు తమ మలి పలుకులలో ఉపన్యాసకులిద్దరూ మానవుడు దైవ స్థాయికి ఎదగటానికి కావలసిన ముఖ్య విషయాలను చెప్పారని, ఉపనిషత్ కథలో చెప్పిన విధంగా మానవులు తమలో గల సాత్విక, రాజసిక, తామసిక గుణాలను సమతుల్యంలో ఉంచుకోగల్గినప్పుడు ఎంతో శ్రేయస్సు కలుగుతుందని చెప్పారు.

సాంస్కృతిక కార్యక్రమంలో కుమారి రెష్మిత 'గణేశ స్తుతి పదం' ఆలంబనగ చేసిన నాట్యాభినయనాన్ని అందరూ ఎంతో ఆసక్తితో తిలకించారు. (NABARD) లో ఆఫీసర్‌గా పనిచేసి పదవీ విరమణ అనంతరం తమ తండ్రి కీ॥ శే॥ తాడేపల్లి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి

ఆవేశపూర్వక నిర్ణయాలు అనర్థాలను తెస్తాయి

గారు రచించి స్వరపరచిన 'శ్రీ లలితా సహస్రనామ గీతాలను శ్రీ తాడేపల్లి రాందాస్ గారు కర్ణాటక సంగీత బాణీలో శ్రావ్యంగ గానం చేశారు. సద్గురు స్వామి శివానంద మహారాజ్ రచించిన 'విశ్వప్రార్థన' ని స్ఫూర్తిగా తీసుకొని, వారి తండ్రి చేసిన అనుసృజన గీతాన్ని పాడి శ్రీరాందాస్ గారు అందరి ప్రశంసలనందుకున్నారు. మొదటి సభకు విచ్చేసిన ప్రముఖులకు, లైబ్రరి కర్యాదర్శి, శ్రీ బి. గంగాధర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

భోజనానంతరం జరిగిన రెండవ సభ ఋషిప్రభాకర్ గురూజికి గురుపూజతో ప్రారంభమయినది. ఈ సభకి ఆచార్య శ్రీనివాస గురూజి అధ్యక్షత వహించగ, ఆచార్య రమేశ్ గురూజి ముఖ్య అతిథులను వేదికపైకి ఆహ్వానించి, మానవ అభ్యుదయ అధ్యయన సంస్థ వార్షికోత్సవ వివరాలను తెలిపారు.

ముఖ్య అతిథి, జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, శ్రీ సదా వెంకటరెడ్డి గారు భారతీయ సంస్కృతి యొక్క విశిష్టతను తెలుపుతూ, నేటి యువత ఆచరించవలసిన మార్గాన్ని విశదీకరించారు. **Council for Green Revolution** వ్యవస్థాపకులైన శ్రీమతి లీలా లక్ష్మారెడ్డి గారు ఆత్మీయ అతిథిగా విచ్చేసి, వృక్షం సమాజానికి గురువుగా ఎంతో బోధచేస్తుందని, దేశ నిర్మాణంలో యువత బాధ్యత ఎంతో ఉందని, దానికి తల్లి దండ్రుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. తనదంతరం జరిగిన యోగ ప్రదర్శనలో జాతీయ స్థాయికి ఎదిగిన కుమారి అనిత, చి॥ నాగరాజ్ మరియొక చిన్నారి పాల్గొని తమ ప్రావీణ్యాన్ని చూపారు. దీనికి ఎంతో సంతోషిస్తూ, శ్రీ లక్ష్మారెడ్డి గారు వారిని సత్కరించారు. ఆచార్య వి. విశ్వనాథంగారు మాట్లాడుతూ, యోగాసనాల శిక్షణ పొందేవారికి పలు సూచనలు చేసి ఉత్సాహపరిచారు.

యోగ ఉపాధ్యాయులుగా తర్ఫీదు పొందిన 30 మంది యువతియువకులకు యోగ్యతా పత్రాలను, సంస్థ చిహ్నపు ఫోటోలను ముఖ్య అతిథులు అందజేశారు. ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారు యోగ గురువులను సన్మానించారు. యోగ మార్గంలో ఎన్నో సంవత్సరాలు సేవలందించిన శ్రీ నాగభూషణాచార్యుల దంపతులకు పాద పూజచేసి మన సంప్రదాయాలను ఎలా పరిరక్షించుకోవాలో, ఆచార్య రమేశ్ గురూజి మరియు ఆచార్య శ్రీనివాస్ గురూజి యువతీయువకులకు తెలియజేశారు.

వ్యాస పూర్ణిమ ఉత్సవాలు జయప్రదం కావటానికి విచ్చేసిన ముఖ్య ఆత్మీయ అతిథులను రెండు సంస్థల తరఫున కార్యకర్తలు శాలువలతో సత్కరించారు. చివరగ ఆచార్య రమేశ్ గురూజి వచ్చిన అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు ఆర్థికంగా తోడ్పడిన 'శ్రీ తుల్జాభవన్ ధర్మశాల వంశపారంపర్య ట్రస్టీ అయిన శ్రీ మనోజ్ కె. ప్రసాద్ గారికి, వారి సోదరి శ్రీమతి నీతూసింగ్ గారికి అభివందనలు తెలిపారు.

*– ఎస్. వెంకటేశ్వరరావు,*
*ఎం. అర్వింద్ కుమార్*

**ఆవేశం వివేకాన్ని నశింప చేస్తుంది**

**విశేష భారతి** (శ్రావణ కృష్ణ షష్ఠి నుండి భాద్రపద కృష్ణ షష్ఠి వరకు)

# 2018 సెప్టెంబర్ నెలలో విశేష తిథులు

| | |
|---|---|
| 02-09-2018 | భానుసప్తమి, శ్రీకృష్ణాష్టమి, శ్రీకృష్ణ జయంతి |
| 05-09-2018 | సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం |
| 08-09-2018 | మాస శివరాత్రి |
| 09-09-2018 | పొలాల అమావాస్య |
| 10-09-2018 | సుబ్రహ్మణ్య భారతి జయంతి |
| 13-09-2018 | వినాయకచవితి |
| 14-09-2018 | ఋషిపంచమి |
| 17-09-2018 | హైదరాబాదు విమోచన దినోత్సవం, విశ్వకర్మ జయంతి |
| 19-09-2018 | గజలక్ష్మీవ్రతం |
| 21-09-2018 | వామన జయంతి |
| 23-09-2018 | అనంత పద్మనాభవ్రతం, అనంతచతుర్దశి గజగౌరీవ్రతం, వినాయక నిమజ్జనం |
| 24-09-2018 | ఉమా మహేశ్వరవ్రతం/సావిత్రీవ్రతం |
| 25-09-2018 | పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి |
| 27-09-2018 | బలరామ జయంతి, భాద్రపద కృష్ణ విదియ రైతు దినోత్సవం |

**కీర్తిశేషులు అంటే మరణించినా జీవించే వున్నారని అర్థం. ఎందుకంటే వారు మరణించినా వారి పేరు జీవించే ఉంటుంది**

Printed and Published by G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY, Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters, I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004, Published at A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM 6-1-110, Padmaraonagar, Secunderabad - 500 025 Editor Acharya Kasireddy Venkat Reddy.
Tel : 040-27503274

మనకు అవసరాలు గుర్తున్నంతగా సామర్థ్యాలు గుర్తుండవు